RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 29 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మే,15, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి

తెలంగాణ పత్రిక బ్యూరో,ఢిల్లీ:
రాష్ట్రపతి భవన్ లో బుధవారం ఉదయం సుప్రీం కోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ గవాయ్‌తో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకారకార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు,గవర్నర్లు తదితరులు హాజరయ్యారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డులకెక్కారు.జస్టిస్ గవాయ్ 1960 నవంబర్ 24వ తేదీన మహారాష్ట్రలోని అమరా వతిలో జన్మించారు. 1985లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదులతో కలిసి పనిచేశారు. అనతికాలంలోనే స్వతత్రంగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. ఆయన మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవి ద్యాల యాలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా కూడా పనిచేశారు.

## నేటినుంచి సరస్వతి పుష్కరాలు




### కాళేశ్వరం త్రివేణి సంగమంలో సీఎం పుణ్యస్నానం

సరస్వతి ఘాట్ ప్రారంభానికి ముహూర్తం ఖరారు
- పుష్కరాల సందర్భంగా ప్రత్యేక యాగాలు, హారతులు, సౌకర్యాలు

హైదరాబాద్,మే 14, తెలంగాణ పత్రిక:
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాలో ఉన్న కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో మే 15వ తేదీన ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాలు విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సంతరించు కున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈపుష్కర ఘాట్‌ను ప్రారంభించ నున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కాళేశ్వర త్రివేణి సంగమంలో నిర్వహించబ డుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుణ్యస్నానం ఆచరి ంచేందుకు ఈ ప్రదేశాన్ని సందర్శించనున్నారు. ఆయ నసందర్శనతో పుష్కరాల ఉత్సవం మరింత వైభవంగా సాగనుంది.కాళేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి ఘాట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈఘాట్ ప్రారం భంతో పాటు 12 యేళ్ల తరువాత జరుగుతున్న సరస్వతి పుష్కరాలు ప్రారంభమవుతాయి. పుష్కర కాలం12రోజుల



పాటు ఉంటుంది, ఇందులో విశేష ఆధ్యాత్మి కమైన వేళలు, యాగాలు , ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి 11.00 గంటల వరకు పుష్కర యాగాలు నిర్వహించబడతాయి. ఉదయం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాలహారతి కూడా ఏర్పాటు చేయబడుతుంది.



## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం..

ఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధదళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చరలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు.

**ఈ భేటీపై రాష్ట్రపతి భవన్ ట్వీట్:**
"రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.



## పునః పరిశీలించండి.. సింధు ఒప్పందంపై భారత్‌కు పాకిస్థాన్ లేఖ

**ఇస్లామాబాద్,మే 14:** సింధు జలాల ఒప్పందంపై మీ వైఖరిని పునఃపరిశీలించాలని భారత్‌ను పాకిస్థాన్ కోరింది. భారత్ నిర్ణయం తమ దేశంలో సంక్షోభాన్ని సృష్టిస్తుందని వాపోయింది. పాకిస్థాన్ జల వనరుల మంత్రిత్వ శాఖ ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖరాసింది. పొరుగు దేశాల మధ్య కీలక జల భాగస్వామ్య ఒప్పందమైన సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి చేసింది. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఇండియా టుడే టీవీ పేర్కొంది.కాగా, 1960 నాటి సింధు జలాల ఒప్పందం ప్రకారం తూర్పు నదులైన సట్లెజ్, బియాస్, రావి భారత్‌కు, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్‌ను పాకిస్థాన్‌కు ప్రపంచ బ్యాంకు కేటాయించింది. అయితే ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని చంపారు. ఈ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ పలు ఆంక్షలు విధించింది.

## మసూద్ అజార్‌కు 14 కోట్ల నష్టపరిహారం




ఇస్లామాబాద్: ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ఇండియా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఆ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు చనిపోయారు. అయితే జైషే మహమ్మద్ చీఫ్, ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబం ఆ దాడుల్లో హతమైంది. మసూద్ అజార్‌కు చెందిన 14 మంది చనిపోయిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఓ ప్రకటన చేస్తూ.. భారత్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయాలు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మసూద్ అజార్‌కు నష్టపరిహారం కింద 14కోట్లు దక్కే అవకాశాలుఉన్నాయి.

## మిస్ వరల్డ్ బ్యూటీస్‌కి ఘనస్వాగతం పలికిన ఓరుగల్లు



**వరంగల్, మే,14, తెలంగాణ పత్రిక:**
మిస్ వరల్డ్ అందగత్తెలకు ఓరుగల్లు నగరం ఘన స్వాగతం పలికింది. మిస్ వరల్డ్ పోటీదారులైన 57 మంది ఇంటర్నేషనల్ బ్యూటీస్ కొద్దిసేపటి క్రితమే వరంగల్ నగరాన్ని చేరుకున్నారు. వారు కాకతీయ వారసత్వ సంపదను సందర్శించేందుకు హైదరాబాద్ నుంచి హరిత కాకతీయ హెూటల్‌కు చేరుకున్న సుందరీ మణులకు బతుకమ్మ, తదితర సాంస్కృతిక కార్యక్రమంతో కళాకారులు గొప్ప స్వాగతం పలికారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ రెండు బృందాలుగా వరంగల్ లోని కాకతీయ కట్టడాలను సందర్శించ నున్నారు. 22మంది గల ఒక బృందం హన్మకొండలోని వేయి స్తంభాల గుడి, వరంగల్ కోటను సందర్శిచనుం డగా.. 35 మందిగల మరో బృందం.. ములుగు జిల్లా పాలంపేటలోని యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు.రా మప్ప ఆలయంలో పేరిణి నృత్య ప్రదర్శన, లైటింగ్ షో నిర్వహించ నుండగా.. ఎన్ఐటీ వరంగల్ రిటైర్డ్ ప్రొఫెసర్ కె. పాండు రంగ రావు ఆలయ శిల్పకళ, చరిత్రనవివరిస్తారు.


## యూపీఎస్సీ ఛైర్మెన్‌గా అజయ్ కుమార్



న్యూఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మెన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ ను నియ మించారు. కేంద్ర వ్యక్తిగత వ్యవహారాల శాఖ తన ఆదే శాల్లో ఈవిషయాన్ని తెలిపింది. ఏప్రిల్ 29 వ తేదీన ప్రీతి సుదన్ పదవీ కాలం ముగిసిన నేప థ్యంలో ఆ పోస్టు అప్పటి నుంచి ఖాళీగా ఉన్నది. అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మెన్‌గా నియమిస్తూ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము క్లియర్ చేశారు.

## బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

### పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ



న్యూఢిల్లీ, మే14: భారత్, పాక్ ల మధ్య కా ల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో..భారత్ జవాన్.. పూర్ణమ్ కుమార్ షా..2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపు తుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న .. జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషి యల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్‌కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిసున్నారు.ఆయన ఏప్రిల్ 23న సరిహ ద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకు న్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు.

## మరో 540 మిలియన్ డాలర్లను నిలిపివేసిన ట్రంప్

వాషింగ్టన్ :హార్వర్డ్‌యూనివర్శిటీపై ట్రంప్ కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆ యూనివర్శిటీకి మరో 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లపై కోత విధించింది. ట్రంప్ యంత్రాంగం గతంలో నిలిపివేసిన 2.2 బిలియన్ డాలర్లకు అదనంగా ఎనిమిది ఫెడరల్ ఏజన్సీల నుండి 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లను నిలిపివేస్తున్నట్లు మంగళవారం ఫెడరల్ యాంటి సెమినిజం టాస్క్‌ఫోర్స్ (యూదు వ్యతిరేక బృం దం) హార్వర్డ్‌కు రాసిన లేఖలో పేర్కొంది. హార్వర్డ్ దాతృత్వం మరియు వివక్షకు నిలయంగా మారిందని, అత్యుత్తమ విద్యాసంస్థగా దాని వారసత్వాన్ని తిరిగి పొందేందుకు సుదీర్ఘ పోరాటం చేయాల్సి వుందని లేఖలో పేర్కొంది.



## రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నలుగురు ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్, మే,14, తెలంగాణ పత్రిక:**
రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా సీనియర్ జర్నలిస్టులు పీవీ శ్రీనివాస్, అయోధ్య రెడ్డి, న్యాయవాదులు దేశాల భూపాల్, మోహిసినా పర్వీన్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వారితో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ కె. రామకృష్ణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసినఆర్టీఐ కమిషనర్లకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. వీరు పదవీబాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల పాటు లేదా వయసు 65 ఏళ్లు నిండే వరకు వారు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లుగా కొనసాగుతారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి జోక్యంతో ఇటీవలే కమిషన్ నియామకాన్ని ప్రభుత్వంరాష్ట్ర సమాచార కమిషనర్లుగా నలుగురు ప్రమాణ స్వీకారం చేపట్టింది.

## జూన్ 2 నుంచి రెవెన్యూ సదస్సులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మే,14, తెలంగాణ పత్రిక:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన వచ్చే నెల 2వ తేదీ నుంచి భూ భారతి చట్టంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించామన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు,,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





వెల్దుర్తి, మే 14, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులను ఎంపీ రఘునందన్ రావు సన్మానించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్దుర్తి మండలం చెందిన భావన 564 మార్కులు సాధించగా, హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్553, జగ్గా శ్రీ చరణ్ గౌడ్551, హనుమాద్రి పావని 550, మార్కులు సాధించి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచారు వీరిని ఎంపీ రఘునందన్ రావు సన్మానించి అభినందించారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని రాబోవు రోజుల్లో గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంఈఓ యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఏ ఎస్ ఓ (సివిల్ సప్లై ఆఫీసర్) సంధ్యా ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 14 ( తెలంగాణ పత్రిక ) బుధవారము ఉప్పల్ ( ఏ ఎస్ ఓ)సివిల్ సప్లై ఆఫీసర్ సంధ్య ను బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్రమర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ సర్కిల్ లో ఎన్ని తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని ఎన్ని జారీ చేశారని ఉప్పల్ డివిజన్ పరిధిలో రేషన్ షాపుల వివరాలు లబ్ధిదారునికి సన్న బియ్యం మొదలగు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది, అలానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ చిత్రపటం రాష్ట్రపతి ద్రౌపది మూర్ము చిత్రపటం ను పెట్టాలని అన్నారు ఈ సందర్భంగా ఏ ఎస్ ఓ సంధ్య మాట్లాడుతూ మొత్తం ఉప్పల్ సర్కిల్ పరిధిలో 20585 దరఖాస్తులు వచ్చాయని వాటిలోంచి 426 జారీ చేశామని మరో 1600 ఈనెల నాలుగో వారం వరకు జారీ చేస్తామని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్ ,దువ్వాళ రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,అడెపు రమేష్ స్వామి గౌడ్,రాజు చారి తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల సలహా మేరకే మందులను వాడాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



బోథ్, మే 14,తెలంగాణ పత్రిక: బోథ్ మండలం లోని పట్నాపూర్ గ్రామం నందు బుధవారం జిల్లా వైద్యశాఖ, నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నిర్వహించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలు నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, వైద్య బృందం తో రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు -సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్‌కు రూ.4 కోట్ల నిధులు

### - సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్, కాలనీ వాసులు-పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మే 14 ( తెలంగాణ పత్రిక ) అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా సమయంలో ఉప్పల్ వాసుల కష్టాలు తీరలేదు. నియోజ కవర్గానికి నిధులు తేలేదు.. అభివృద్ధి పనులను చేపట్టలేదు. నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి గారి సారధ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పెండింగ్ పనులకు సైతం చకచకా అనుమతులు రావడంతో పాటు వేగంగా పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ అభివృద్ధి కోసం రూ. 10కోట్ల ప్రత్యేక ఫండ్ ఇవ్వగా ఆ తర్వాత జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఉప్పల్ లో రూ. 27 కోట్లతో నల్లచె రువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు రూ. 4కోట్ల నిధులు మంజూరు చేశారు. ఉప్పల్ డివిజన్ లో చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న ఆనంద్ నగర్ కాలనీ, పద్మావతి కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ వాసుల ఇబ్బందులకు రూ. 4 కోట్ల నిధులతో చేపట్టే పనులతో శాశ్వత పరిష్కారం లభించనుంది. మంగళవారం ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికీ పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కాలనీల వాసులు ధన్యవాదాలు చెప్తూ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సత్యనారాయణ, ఏ ఎం హెచ్ ఓ రంజిత్ ,మోదుగు మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి (పద్మావతి కాలనీ అధ్యక్షులు ) బకారం లక్ష్మణ్ సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా ,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి ,అంజి రెడ్డి,బాను ప్రకాష్, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ ఎల్లయ్య సత్తయ్య ,తుమ్మల దేవేందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్ సాంబశివుడు బోడిగా మల్లేష్ గౌడ్,మురళి అంజయ్య ,విజయేందర్ రెడ్డి ,కొండల్ రెడ్డిరామకృష్ణగౌడ్,నర్సింహ రెడ్డిరాములు నారాయణ పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న పిల్లర్ గుంతలో పడి మృత్యువాత పడిన ఇద్దరు మైనర్ పిల్లలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో మే 14 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ భగయత్ లో నిర్మాణం లో ఉన్న కుల సంఘ భవన పిల్లర్ గుంతలో పడి ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, ఉప్పల్ పోలీసుల వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన సుజాత వెంకటేష్ దంపతులు కురుమ నగర్ లో బతుకుదెరువు కోసం కిరాయిగా ఉంటున్నారు వీరికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు మణికంఠ (15 )అర్జున్ (8) మంగళవారం తన ఇద్దరు కొడుకులు కనిపించడం లేదని ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఆ ఇద్దరు పిల్లలే బుధవారం ఉదయము నిర్మాణంలో ఉన్న భవనం పిల్లర్ గుంతలో శవాలై కనిపించారు, బుధవారం ఉదయం స్థానికులు గుంతలో తేలుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించగా స్పందించిన సీఐ ఎలక్షన్ రెడ్డి ఎస్సైలు వీరితో పాటు హైడ్రా, డి ఆర్ యఫ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని నిర్మాణ దశలో ఉన్న పిల్లర్ గుంతలో పడి న ఇద్దరి మృతదేహాలు లభ్యమవడంతో పోస్టుమార్టం నిమ్మితము గాంధీ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు చిన్నారులు ఈతకు వచ్చి మరణించారా మరి ఏదైనా సంఘటన జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు,

## ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 14 బుధవారం రోజు దులూరు గ్రామంలో ఆయిల్ పామ్ పంట పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి కూసరి మౌనిక బొమ్మెనా క్లస్టర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది

ఆయిల్ పామ్ వేసుకోవాలనే రైతులు ముందుగా ఎకరానికి 57 మొక్కలకి ఒక్కో మొక్కకి 20 రూపాయల చొప్పున మొత్తం 1140 రూపాయలు డి ఎస్ హెచ్ ఓ జగిత్యాల్ అను పేరు మీద డిడి తీయవలసి ఉంటుంది ఈ పంట నాటిన 4 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం ఇస్తుంది ఈ పంటకు చీడ పీడల బెడద చాలా తక్కువగా ఉంటుంది అలాగే కోతుల బెడద పక్షుల బెడద ఉండదు ఈ మొక్కలు పెట్టుకునే వారు 9లి9లి9 మీటర్లు సమాంతర పద్ధతిలో మొక్కలు నాటాలి అలాగే ఎటం 2 అడుగులు అనగా 60లి60లి60 సెంటీమీటర్ల పొడవు వెడల్పు తో గుంతలు తీయాలి నటుటకు ముందు ఒక్కో గుంతలో 400 గ్రాముల సింగిల్ సూపర్ పాస్పెట్ లేదా 200 గ్రాముల డి ఏ పి మరియు 50 గ్రాముల ఫోరేట్ గుళికలు వేసి మొక్క నాటి మట్టితో నింపాలి ఈ పంట నాటిన 3 సంవత్సరాల వరకు అంతర పంట గా మొక్క జొన్న సోయా నువ్వు తదితర పంటలు వేయవచ్చు వరి పంట వేయరాదు అంతర పంటలు వేసే సమయంలో మొక్క నుండి 3 మీటర్లు దూరం నుండి దున్నుకోవాలి 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మీ దగ్గరలో కలెక్షన్ సెంటర్ నందు దళారులు ప్రమేయము లేకుండా నేరుగా కొనుగోలు చేస్తారు కొనుగోలు చేసిన 15రోజుల లోపు రైతు యొక్క బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారు అలాగే అంతార పంట వేసిన రైతులకి ఒక ఎకరానికి 4200 రూపాయలు ఒక సంవత్సరానికి మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు ఇస్తారు ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఎక్స్యూటివ్ మండల అధికారి శ్రవణ్ అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

### -కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలి- క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనం-పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలి



–పరకాల నియోజకవర్గం మే 14 (తెలంగాణ పత్రిక) బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు. సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు.గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్యాడర్ కృషితోనే ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ పెరిగింది అని,కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం,కులగనను చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో క్యాడర్కు గౌరవం ఉంది ,పార్టీ జెండా పార్టీ పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు.గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది:మంత్రి సీతక్క.



ఏటూరునాగారం(ములుగు) మే14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూతడిసిన ధాన్యాన్నీ కూడా ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది. ఆరుగాలం కష్టం చేసి రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది. పంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుంది.... నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందిజిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆనందం కరువైన అభివృద్ధి

'ఆనందమె జీవిత మకరందం' అంటాడు సినీ కవి సముద్రాల. ఇంతకూ సదరు ఆనందానికి మూలకందం ఏది? అంతులేని సంపదలా? అఖండ జ్ఞాన విజ్ఞానాలా? శాంతి సామరస్యాలా? స్నేహమయ సామాజిక సంబంధాలా? జనచైతన్యమా? ప్రజానుకూల పాలనా విధానాలా? ఇటీవల విడుదలైన 'ప్రపంచ సంతోష నివేదిక' (2025) వీటన్నిటిని తనదైన శైలిలో విశ్లేషించి దేశాలకు ర్యాంకులిస్తుంది. వీటిల్లో కొన్ని మన కళ్ళు తెరిపిస్తాయి. కొన్ని నివ్వెర పరుస్తాయి. కొన్ని ఉసూరుమనిపిస్తాయి. ఈ నివేదిక ప్రపంచ దేశాల్ని మూడు గ్రూపులుగా విడదీస్తుంది. మొదటి 48 దేశాలు ఆనందంలో ముందున్నవి. వీటిలోనూ అగ్రభాగాన వున్న 20 దేశాల్లో 14 పారిశ్రామిక యూరపు దేశాలు. ఫిన్‌లాండుది ప్రథమ స్థానం. డెన్మార్కు, ఐస్లాండు నార్వే, స్వీడన్లవి తర్వాతి స్థానాలు. ఆశ్చర్యం ఏమంటే కోస్టారికా, మెక్సికోలకు మొదటి పది ర్యాంకుల్లో చోటు దక్కడం. ఎల్ సాల్వడార్, నికరాగువా, వియత్నాంలు మొదటి గ్రూపు లోకి దూసుకురావడం. ఇక అమెరికా 11 స్థానాలు పోగొట్టుకొని 24వ స్థానానికి దిగజారిపోగా, బ్రిటన్ 2017 తర్వాత ఎప్పుడూ లేనట్టుగా 23వ స్థానంతో సరిపెట్టుకుంది! ఇజ్రాయిల్ 8వ స్థానంలో నిలిచి నివ్వెరపరిచింది. రెండో గ్రూపులోని 49 దేశాల్లో జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, రష్యా, చైనా, వెనిజులాలున్నాయి. నేపాల్ 92వ స్థానంలో నిలిచి ఈ గ్రూపులో చోటుదక్కించుకోడం విశేషం. మూడవ గ్రూపులోని 51 దేశాల్లో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ లు క్యూ గట్టగా ఆఫ్ఘనిస్తాన్ అట్టడుగుకు చేరింది. ఆశ్చర్యం ఏమంటే మానవాభివృద్ధిలో ఎదురులేని క్యూబా, సంపద (జిడిపి) స్థానే ఆనందాన్ని (జిహెచ్‌పి) అభివృద్ధికి గీటురాయిగా లెక్కించుకొనే భూటాన్‌తో సహా 48 దేశాలకు ఈ నివేదికలో చోటే చిక్కలేదు. వాటి డేటా అందుబాటులో లేదట! సహజం గానే తలసరి సంపద, ఆయుష్షు, స్వేచ్ఛ, శాంతి, అవినీతి రాహిత్యం, ప్రభుత్వాల మీద నమ్మకం, భవిష్యత్తు మీద భరోసా%ఇవన్నీ సంతోషానికి తూకపురాళ్ళుగా ఈ నివేదిక తీసుకుంది. దీనికోసం ప్రపంచ బ్యాంకు సుస్థిరాభివృద్ధి గణాంకాలను వాడుకుంది. మరోవైపు "సంతోషం అంటే జీవితంలోని తృప్తే" అంటుందీ నివేదిక. స్నేహ హస్తమందించడం, కలిసి మెలిసి జీవించడం, స్నేహితులను సమకూర్చుకోడం, ప్రేమగా పలకరించుకోడం, ఇతరుల్ని నమ్మడం, జీవితాన్ని ప్రేమించడం, నిస్పృహకు లోనుగాకుండడం, పరస్పరం పంచుకోవడం, ఉమ్మడితనం లాంటివన్నీ సంతోష హేతువులుగా లెక్కిస్తుంది. సామాజిక జీవితానికి పెద్ద పీట వేస్తుంది. శరణార్థుల్ని ఆదుకోమంటుంది. మరీ చిన్న కుటుంబాల్లో సంతోషం వుండదంటుంది. ఇంట్లో నలుగురైదుగురుండే లాటిన్ అమెరికా దేశాల్ని సంతోష ధామాలంటుంది. కోవిడ్ తర్వాత మనుషుల్లో మంచి మార్పు వచ్చిదంటుంది. స్థిమితపడ్డాక మళ్ళీ వెనక్కి పోతున్నామన్న శంకనూ లేవనెత్తుతుంది. ఇలాంటి గీటురాళ్ళ కోసం "గాలప్ వరల్డ్ పోల్" డేటాను ప్రమాణంగా తీసుకుంటుంది. మన యువత ఒంటరిదై పోవడాన్ని అన్నిటి కంటే ప్రధాన సమస్యగా ఈ నివేదిక పేర్కొంటుంది. మన యువకులు స్నేహం చేయడం మరిచిపోతున్నారట. సమాజానికి దూరంగా వుండిపోతున్నారట. వీరిలో నిస్పృహ పెరుగుతోందట. వ్యవస్థల పట్ల విశ్వాసం క్రమంగా సడలుతోందట. ఈ ధోరణి అమెరికాలోనూ, దక్షిణ కొరియాలోనూ మరీ తీవ్రంగా వుందట. ఇంత చెప్పిన "ప్రపంచ సంతోష నివేదిక" సైన్సూ, సంపద వున్నంత మాత్రాన సంతోషంగా వున్నట్టు చెప్పలేమంటోంది. పారిశ్రామికంగా, వైజ్ఞానికంగా ఎంతో ముందున్న అమెరికా, యూరపు దేశాలు సంతోషపరంగా వెనక్కి వెళుతున్నాయని హెచ్చరిస్తోంది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయనీ అక్కడి లక్ష మరణాల్లో 23 ఆత్మహత్యలేననీ లెక్కేసి మరీ చెప్తోంది. ఈ దేశాల పురుషుల్లో, మధ్య వయస్కుల్లో నిస్పృహ, అభద్రతా పెరగడం ప్రమాదకరమంటోంది. ఇక్కడితో ఈ నివేదిక ఆగలేదు. పారిశ్రామిక దేశాల్లో వస్తున్న రాజకీయ మార్పుల్ని, ఓటింగు సరళిని కూడా ఇది సంతోషంతో ముడిబెట్టింది. అక్కడ శరణార్థుల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. ప్రపంచీకరణ అంటే ఏవగింపు వచ్చేసిందట. ఎన్నికల్లో సంప్రదాయ వ్యవస్థల పట్ల, పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల నమ్మకం సడలిపోతోందట. కొత్త పార్టీలు వున్నట్టుండి పుట్టుకొస్తున్నాయట. తీవ్ర వామపక్షం వైపో, పచ్చి మితవాదం వైపో ఓటర్లు వొరిగిపోతున్నారట. బ్రెక్సిట్, ట్రంప్ విజయం, ఇటీవల జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్కు, ఫిన్లాండుల్లో వచ్చిన రాజకీయ మార్పులు ఈ అభద్రత వల్లా, ఈ అపనమ్మకం వల్లా వచ్చినవేనట! ప్రపంచీకరణ, ఆటోమేషన్, వ్యాపారాల్లో అవినీతి సంప్రదాయ రాజకీయాల్ని కుదిపేస్తున్నాయట. జీవితంలో తృప్తి లేకపోవడమంటే ప్రజాస్వామ్యంలో నమ్మకం లేకపోవడమేనని ఈ నివేదిక విశ్లేషించడం పెద్ద హెచ్చరిక! ఈ ధోరణి ఒక సంస్కృతిగా మారడంతో ఇచ్చిపుచ్చుకోడాల్లో కూడా అభివృద్ధి చెందిన దేశాలు వెనకబడి పోతున్నాయనడం పెద్ద ప్రమాదసూచిక! ఈ రిపోర్టు కొన్ని "భయాల్ని" కూడా ముందుకు తెచ్చింది. సంప్రదాయ విలువలు నానాటికి పలచబడిపోవడం, వ్యవస్థల మీద నమ్మకం సడలిపోవడం, ప్రపంచీకరణను జనం ఈసడించుకోవడం, వర్గ పోరాటాలు విస్తరించడం ఇవన్నీ ఈ "భయాల" కిందికి వస్తాయి! రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కూడా ఇంకా ఈ ధోరణి ఏమిటని ఈ నివేదిక నిర్వేదపడుతుంది! బెర్లిన్ గోడ పతనమయ్యాక కూడా ఇలా జరగడమేమిటని దిగాలు పడిపోతుంది. మరీ అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఈ వాతావరణం కనిపించడమా అని హైరానా పడుతుంది. అదే సమయంలో ఇంకో కోణం నుంచి చూస్తే మానవ చరిత్రలో మనం ఎప్పుడూ ఎరగనంత సంపన్నులం. విద్యావంతులం. ప్రపంచ జ్ఞానం వున్నవాళ్లం. ఏడాదికి 500 డాలర్ల సాయం ఆపన్నులకు అందిస్తున్న వాళ్ళం. ఎంత సంతోషాన్నైనా సంపాదించుకోగల స్తోమత వున్నవాళ్లం. దీన్నీ మరిచిపోరాదంటుందీ నివేదిక. కానీ విచిత్రమేమంటే నలుగురు కూర్చుని భోంచేయడం, పోగొట్టుకున్న పర్సును తిరిగి తెచ్చివ్వడం లాంటి వాటిని కూడా సంతోష సూచికలో చేర్చిన "ప్రపంచ సంతోష నివేదిక" జాతులకు జాతుల్నే నిర్మూలన చేస్తున్న యుద్ధాల గురించి మాట్లాడదు. జాతి విద్వేషాల గురించి ప్రస్తావించదు. అసమానతల్ని పట్టించుకోదు. సకల మానవ విలువల్నీ హరిస్తున్న కార్పొరేట్ సంస్కృతిని గురించి పెదవి విప్పదు. నానాటికి హరించుకుపోతున్న ఉపాధి గురించి నోరెత్తదు. చివరగా చెప్పుకోవలసింది మన దేశం గురించి! భారతదేశం 128వ స్థానం నుంచి 11 స్థానాలు ఎగబాక గల్గింది.

### వైయస్సార్ బాటలో డాక్టర్ మట్టా దయానంద్ "విజయ్" కుమార్

# నమ్ముకున్న వాళ్ళకి నమ్ముకున్నంత కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్న వైనం..

కల్లూరు మే 14(తెలంగాణ పత్రిక) సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కుటుంబం పేద ప్రజలకు వైద్యం చేసే వైద్యులుగా లేదా ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడే వైద్యులుగా మాత్రమే తెలుసు కానీ వారి ప్రజా ప్రస్థానం సత్తుపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మట్ట ఆరోగ్యమ్మ స్వయంగా వెయ్యికి పైగా నార్మల్ డెలివరీలు అవలీలగా చేసి తల్లి బిడ్డకు మందులు మరియు ఆర్థిక సహాయం చేసే వాళ్లంటే వారి యొక్క ఉచిత వైద్య సేవ వైద్య వృత్తికే వన్నెతెచ్చిన మట్టా ఆరోగ్యమ్మ కృష్ణయ్య దంపతులు, వారి ఆశయ సాధన తో పాటు ప్రజాసేవలో మరో నాలుగు తరాలు వారి పేరు చెప్తే గర్వపడేలా చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. మొదటి నుంచి ఆయన మాట ఇస్తే మడమ తిప్పని నైజం అని నమ్ముకున్నోళ్లకు నమ్ముకున్నంత సహాయం చేసే వ్యక్తిత్వం అయినది అని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆయన అనుచరులు గర్వంగా చెప్పుకుంటారు. నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తట్టుకునే శక్తివంతుల జాబితాలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముందు వరుసలో ఉంటారని రాజకీయ ప్రత్యర్థులు సైతం ఆయనను చూసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసిన ఆయనను నమ్ముకున్న కార్యకర్తల కోరిక మేరకు ప్రత్యర్థి పార్టీ వాళ్లను సైతం పక్కన పెట్టారు.ఆయన రాజకీయ లబ్ధి కంటే తనను నమ్ముకున్న కార్యకర్తలే తనకు ముఖ్యమని తేల్చేశారు. కరుడుగట్టిన రాజకీయ నేతలను సైతం మట్టికరిపించేలా రాజకీయ వ్యూహాలు రచించే చాణిక్యత ప్రజల నాడి తెలిసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఖమ్మం జిల్లాలో పేరు మోసిన డాక్టర్లలో వారి కుటుంబానికి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. డబ్బులే ముఖ్యం కాదు నిస్సహాయ స్థితిలో ఉన్న పేద ప్రజలు వారి ఆరోగ్యం మరియు చదువుకోలేని విద్యార్థులు మట్టా కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తల కోసం విశ్వసనీత మాట ఇస్తే మడమ తిప్పని నైజం డాక్టర్ మట్టా దయానంద్ ను దగ్గర నుంచి చూసిన వేలాది మంది కార్యకర్తల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది. ప్రజా ప్రస్థానంలో రాజకీయ ఉద్దండులని సైతం మట్టి కరిపించిన వ్యూహం ఇప్పటికీ ఎప్పటికీ సామాన్య రాజకీయ నాయకులకు అర్థం కాదు. డాక్టర్ మట్టా దయానంద్ రాజకీయ వ్యూహాలలో చిక్కుకొని విలవిలలాడిపోతున్న ప్రత్యర్థి నాయకులు ఎంతో మంది ఉన్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. బిఆర్ఎస్ ఉద్యమ నేత కరుడుగట్టిన తెలంగాణ వాది పదేళ్ల రాష్ట్రాన్ని ఏక చక్రాధిపతిగా శాసించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాచికల ముందు ఏ రాజకీయ నాయకుడు నిలబడలేని ప్రతికూల పరిస్థితులలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల పై వందల తప్పుడు కేసులు బనాయించి రేవంత్ రెడ్డిని సైతం జైలుకు పంపిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. ముందు నిలబడటం అంటే అంత ఆశామాషి కాదు. 10 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండి వర్గపోరుతో పార్టీ చీలికలతో అసమ్మతి నాయకులతో అస్తవ్యస్తంగా ఉన్న పార్టీ కేడర్ ని డాక్టర్ మట్టా దయానంద్ విశ్వసనీయత కార్య దక్షతతో ఒక తాటిపైకి తీసుకువచ్చి ఎలక్షన్ బూత్ కమిటీలో నాయకులు దొరకనటువంటి పరిస్థితి నుంచి 18 వేల పై చిలుకు మెజార్టీతో విజయం సాధించే వరకు అన్ని తానే గెలిపించిన తీరు రాష్ట్ర రాజకీయ నాయకులను సైతం విస్మయానికి గురి చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర అవకాశాన్ని బట్టి రాజకీయాలు చేస్తుంటారని శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకొని రాజకీయ అవసరాలు తీరాక వదిలేస్తుంటారని వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఆయన దిట్ట అంటుంటారు. దళిత బంధు పేరుతో వాడుకొని వదిలేశారని దళిత జర్నలిస్టులలో అసంతృప్తి జ్వలిస్తోందంటే బిఆర్ఎస్ పార్టీ అవినీతి సామ్రాజ్యంలో వందల కోట్లు ఖర్చు పెట్టగలిగే కుబేరులని సైతం సత్తుపల్లి నియోజకవర్గం లో దింపి ప్రచారానికి వాడుకున్నారు. అన్ని వర్గాలకు ప్యాకేజీలు అర్ధరాత్రి వరకు డబ్బుల పంపకాలు ఆర్థికంగా డబ్బులు సమకూర్చే బడాబడా వ్యాపారులు కాంట్రాక్టర్లు కుల సంఘాల నాయకులు సండ్ర గెలుపు కోసం రంగంలోకి దిగి ప్రలోభాలకు గురిచేసిన. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విశ్వసనీయత తో ఆయన సతీమణి డాక్టర్ మట్టా రాగమయి 18 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. నిరంతరం ప్రజల్లో ఉండి వారి సమస్యలు తెలుసుకొని సొంత డబ్బులతో పరిష్కరించే నాయకత్వ పటిమ. కార్య దక్షిత.ప్రజాసేవ లక్ష్యంగా ఆశా ఫౌండేషన్ ద్వారా డాక్టర్ మట్ట దయానంద్ కోట్లాది రూపాయలు నిరుపేద ప్రజల కోసం ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేశారం టే ఆయన సాహసోపేత నిర్ణయాలు వేలాది మంది ప్రజల గుండెల్లో మట్ట కుటుంబం చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తూ దిగవంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నమ్ముకున్న కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ పార్టీలో సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయనను నమ్ముకున్న కార్యకర్తల కోసం సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవడం పట్ల కార్యకర్తలు నాయకులు సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పత్రిక ప్రతినిధి చెవుల నరేష్,

## రాజీవ్ యువ వికాసం పథకం బడ్జెట్ ను పెంచాలి - ఎస్ ఎస్ వి ఎస్ జిల్లా అధ్యక్షుడు కూచన విక్రమ్



ధర్మసాగర్ మే 14 (తెలంగాణ పత్రిక):రాజీవ్ యు వికాసం పథకం యొక్క బడ్జెట్ ను పెంచి అర్హులైన నిరుద్యోగులు అందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని సమ సమాజ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కూచన విక్రమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి బడ్జెట్ ను 6 వేల కోట్ల నుండి 13వేల కోట్లకు పెంచాలని అలా పెంచడం ద్వారా నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఉపాధి అవకాశం మెరుగుపడుతాయని ఈ పథకానికి సుమారు 12 నుండి 13 లక్షల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఈ పథకం బడ్జెట్ 13 వేల కోట్లకు పెంచడం ద్వారా అర్హులైన నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకం బడ్జెట్ను పెంచడం ద్వారా నిరుద్యోగులకు వెన్ను దన్నులా ఉండి ఉపాధి భరోసా మార్గాలు చూపిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ విద్యార్థి సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు స్వాతి, సాయమ్మ పై చర్యలు తీసుకోవాలని కోటగిరి చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో


### కోటగిరిలో రెండోసారి ఆందోళనకు దిగిన మహిళలు



కోటగిరి తెలంగాణ పత్రిక మే 14:నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు చేస్తున్న అంగన్వాడి టీచర్ సాయమ్మ ఆమె కూతురు స్వాతి ,పై చర్యలు తీసుకోవాలని రెండో రోజు మహిళలు కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.... ఇందూరు స్వాతి, సాయమ్మలు, వారి అనుచరులు కాలనీలో న్యూసెన్స్ సృష్టిస్తున్నారని, లేనిపోని నిరాధన ఆరోపణలతో ప్రతిసారి పోలీస్ స్టేషన్కు వెళ్లి నిరాదన కేసులు పెడుతూ ఇబ్బంది పలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఇంటి వారిపై వీరవిహారం చేస్తూ కంటికి కునుకు లేకుండా, మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా పేర్లపై చనిపోతానని, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులు చేస్తున్నారని అన్నారు, ఒక సైకోల వీరవిహారం చేస్తూ ప్రతి ఒక్కరికి ఇబ్బంది పాలు చేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రతి సారి కోటగిరి పోలీస్ స్టేషన్ , సిఐ ఆఫీస్ తో పాటు బోధన్ ఎసిపి తో పాటు నిజామాబాద్ సిపి కలెక్టర్ కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ దళిత కాలనీలో ప్రతి ఒక్కరిని హింసిస్తున్నారని అన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. అనంతరం చౌరస్తా ప్రాంగణం నుంచి కోటగిరి పోలీస్ స్టేషన్ వరకు, ప్లే కార్డ్ లతో భారీ ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం రుద్రూర్ సిఐ కోటగిరి ఎస్సై అక్కడ చేరుకొని వారికి శాంతింప చేశారు. అక్కడి నుంచి బోధన్ ఏసిపి ఆఫీసుకు మహిళలందరికీ తరలి వెళ్లారు. బోధన్ ఎసిపి ఆఫీసులో ఇరువర్గాల వారికి పిలిపించి, కౌన్సిలింగ్ చేయనున్నట్టు పోలీస్ సిబ్బంది తెలిపారు.

## మే 20న సార్వత్రిక సమ్మెకు ఆటో యూనియన్ జేఏసీ పిలుపు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 14): ఖమ్మం జిల్లా సిఐటియు ఆఫీసులో ఆటో , మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ జేఏసీ సమావేశంలో రోడ్డు రవాణా చట్టం 2019 రద్దు చేయాలి . ఆటో, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి . కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని , కార్మిక చట్టాలను పరిరక్షించాలని , కనీస వేతనాలు 26,000 గా నిర్ణయించి అమలు చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కింద డ్రైవర్ లకు ఉపాధి కల్పించాలని , ఇందిరమ్మ ఇళ్లు కట్టించి డ్రైవర్లకు ఇవ్వాలని , ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా అఖిలభారత కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్లు , అసోసియేషన్ ల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏ ఐ ఆర్ టి డబల్యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ , ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి



పెరబోయిన మోహనరావు , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ , బి ఆర్ ఎస్ కె వి జిల్లా నాయకులు ఎస్.కె సతర్ మియా , యూనియన్ నాయకులు సలీమ్ , ములర్ , నవీన్ మరియు డ్రైవర్లు పాల్గొని పిలుపునిచ్చారు .

## సీసీ రోడ్డులకు శంకుస్థాపన చేసిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిసంగారెడ్డి కాంసెన్సీ


(తెలంగాణ పత్రిక ) మే 14బుధవారం రోజున 9వ వార్డులో టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,సదాశివపేట పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి మఠం వీరన్న స్వామి మరియు కాలనీ వాసులు శ్రీహరి శేట్,యాదవరెడ్డి,నయీమ్, బండి రాజు,దుర్గయ్య,అశోక్,మేడికుందే రాజు, గొల్ల శ్రీనివాస్,కుమార్,సంజీవులు,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## మైనార్టీ గురుకుల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి కాంసెన్సీ(తెలంగాణ పత్రిక )మే 14తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. మైనార్టీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలనిమైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులుRLC బహుమతి , జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దయాల లక్ష్మి టీచర్ కుటుంబానికి దయానంద్ పరామర్శ



కల్లూరు, మే 14 (తెలంగాణ పత్రిక):కల్లూరు పట్టణ పరిధిలోని విద్యానగర్ లో అకాల మరణంతో మృతి చెందిన దయాల లక్ష్మి టీచర్ కుటుంబాన్ని సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీ టీచర్ పెద్ద కుమారుడు దయాల కిషోర్ దత్తును పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ బంద్ పిలుపుకు స్పందన లేదు: శ్రీనివాస్ గౌడ్.



వేములవాడ, మే,14, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ ప్రతిపక్ష టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇచ్చిన వేములవాడ బంద్ పిలపుకు ఎలాంటి స్పందనాలేదనీ, బంద్ పూర్తిగా విఫలమైందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కనికరపు రాకేష్ అన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా, రాజన్న గుడి అభివృద్ధి ఆగదన్నారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న గుడి, వేములవాడ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలక రమేష్, పులి రాంబాబు, తోటరాజు, నాగుల రవీందర్, నాగుల విష్ణు, నాగుల రాము, సాబీర్, అబ్బాటి చందు, దూలం భూమేష్, అక్కనపెల్లి నరేష్, కుతాడి రాజేశం, అరుణ్ తేజ చారి, కొక్కుల బాలు, గుర్రం తిరుపతి, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

కల్లూరు, మే 14 (తెలంగాణ పత్రిక):కల్లూరు మండలం, బత్తులపల్లి గ్రామానికి చెందిన లక్కీరెడ్డి శ్రీనివాసరెడ్డి (లేటు) – తులశమ్మ ల కుమారుడి వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు అశోక్ రెడ్డి – లావణ్య లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్ఓసి అందించిన కాంగ్రెస్ నాయకులు...



మల్యాల 14 మే తెలంగాణ పత్రిక:మండలంలోని నూకపెల్లి గ్రామానికి చెందిన అలకుంట నవీన్ అనారోగ్యంతో మంచానికి పరిమితం కాగా శాస్త్ర చికిత్స నిమిత్తం స్థానిక నాయకుల చొరవతో బాధిత కుటుంబ సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను సంప్రదించారు. తక్షణమే మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేశారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు బాధితుడి ఇంటికి వెళ్లి ఎల్ఓసి చెక్కును అందించారు. అడగగానే తక్షణమే స్పందించి మూడు లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యేకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుకట్ల జలంధర్, కాంగ్రెస్ నాయకులు మిట్రీ శ్రీనివాస్,మాజీ జడ్పీటిసి మారంపల్లి లక్ష్మణ్ ,భూమేష్, సుధాకర్,రాజేష్ తదితరులు ఉన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నాయిని బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక..



మల్యాల,ముద్ర,విలేకరి: మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరుట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోరుట్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల తిరుపతి, కోశాధికారిగా కోరుట్ల మనోజ్ కుమార్, సలహాదారుడు కోరుట్ల లక్ష్మీ నర్సయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాచర్ల రాజేందర్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 14( తెలంగాణ పత్రిక) ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ను, టిఆర్ఎస్ పార్టీ తన్నీరు హరీష్ రావును, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ని కలిసి వారందరి ఆశీర్వాదాలు తీసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి తన ధ్యేయమని, పార్టీ కోసం 24 గంటల శ్రమిస్తానని కార్యకర్తల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులకు కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 14:యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం నేమిలె గ్రామంలో కోకట్ల నరసింహులు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు బుధవారం మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.32 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నకీర్త కనకరాజు, నర్సింహులు, శ్రీను, భాస్కర్, మధు, డీలర్ యాదగిరి పాల్గొన్నారు.



## తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై

# వరుస పోరాటాలకు సిద్ధం కావాలి

- హామీలు అమలుచేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి- వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు రేవంత్ ప్రభుత్వ పాలన- వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది- కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ మాత్రమే ఎదుర్కుంటుంది- రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలు- మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్న కేటీఆర్- ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్న కేటీఆర్- ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కీలక సమావేశంలో కేటీఆర్ కామెంట్స్





ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మే 14 (తెలంగాణపత్రిక): ప్రజాపాలన పేరుతో అధికారంలో వచ్చి ప్రజల్ని అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అంతానికి ఆరంభం మొదలైందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సర కాలంలోనే ప్రజల్లో ఇంత వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాన్ని తాను ఇప్పటివరకు చూడలేదన్నారు. అనుభవలేమి, మోసం, అత్యాశ, అందినకాడికి దోచుకోవడం అనే లక్షణాలు పుష్కలంగా ఉన్న రేవంత్ సర్కార్ తో తెలంగాణ అభివృద్ధి రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో హైదరాబాద్ లో సమావేశం అయిన కేటీఆర్, ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకతకు అనుగుణంగా ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు.రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలు చేస్తుందన్నారు. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యచరణ ఉండబోతుందన్నారు. ఇంతేకాదు నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్న కేటీఆర్, ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాల్ని, అవినీతిని ప్రజల్లో బయటపెడతాం అన్నారు. ప్రజలను మోసం చేస్తూ, వేధిస్తుంటే ఊరుకోమన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటాలకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి మీటింగ్ నిలిచిపోతుందన్న కేటీఆర్, ఈ విజయానికి కారణమైన ప్రతీ కార్యకర్తకు, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీ ప్రణాళిక, క్రమశిక్షణ, ప్రజల్లో బీఆర్ఎస్ పై ఉన్న అంతులేని అభిమానానికి ఎల్కతుర్తి సభనే నిదర్శనమన్నారు. ఎల్కతుర్తి బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాల దిశ మారిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా, ఎప్పుడైనా రాష్ట్ర రాజకీయాలకు కేంద్రబిందువు బీఆర్ఎస్సే. సభ తరువాత ప్రజల్లోనూ కార్యకర్తల్లోనూ ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగింది" అని కేటీఆర్ అన్నారు. ఏనాటికైనా తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అన్న సంగతి సభతో మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. పార్టీ 25 సంవత్సరాల సంబురాన్ని వరంగల్ గడ్డపై నిర్వహించే అవకాశం తమకు ఇచ్చినందుకు కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విషయాల్లో తమకు దిశా నిర్దేశం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. సభ నిర్వహణలో భాగం అయిన నేతలతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధి, పుణ్యం వెలికి కోసం నేటి నుండి వేసవి శిక్షణ శిబిరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 14 విద్యార్థులలో నైపుణ్యం వెలికి తీసేందుకు, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 15 రోజులపాటు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ నేటి నుండి ప్రారంభిస్తున్నారు. అందుకు ఏర్పాట్లు నిర్వహణకు సంబంధించి ప్రత్యేక నిధులను కూడా విడుదల చేశారు.రాజపేట మండలంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చందా రమేష్ వివరించారు.విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఒక మంచి అవకాశం కల్పించింది.ఈనెల 15 నుండి 31 వరకు ఈ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 7-00 నుండి 11-00 గంటల వరకు వివిధ అంశాలపై ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారు. ప్రతిరోజు ఉదయం 07-00 నుండి 9-30 వరకు చేస్,క్యారం,యోగా ,డ్రాయింగ్ ,ఫజిల్, రింగ్ బాల్, వాలీబాల్ ,సైబర్ సెక్యూరిటీ పై అవగాహన,పర్సనాలిటీ డెవలప్మెంట్,తదితర అంశాల పై శిక్షణ ఇస్తారు. 9:30 నుండి 9:45 వరకు అల్పాహారం.9-45నుండి 11-00 వరకు తెలుగు,హిందీ ,ఇంగ్లీషు ,గణితం,సైన్స్,సోషల్ సబ్జెక్టులపై బేసిక్స్ బోధిస్తారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరూ ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంఈఓ కోరారు.ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాజాపేట, రఘునాథపురం, చల్లూరు ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ప్రవేశం కొరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన వచ్చునని ఆయన చెప్పారు.గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరాలకు అన్ని ఏర్పాట్లు జరిగినట్లు ఆయన చెప్పారు.

# నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కు ప్రజల కృతజ్ఞతలు



మే 14 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ :జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ వాడలో నీటి సమస్య ఉండగా కాలనీ వాసులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ బుధవారం బోర్ వేయించి మోటార్ ఫిట్ చేయించి నీటి సమస్యను తీర్చారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సహకరించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ కు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని

# పేదలందరికీ వర్తింపచేయాలి

### సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 14 ఉపాధి హామీ పథకాన్ని పేదలందరికీ వర్తింపచేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను ప్రత్యక్షంగా కలిసి వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాను రాను ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన నిబంధనలను ఉల్లంఘిస్తూ,ఉపాధి చట్టాన్ని బలహీనపర్చడానికి బీ జే పీ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులను తగ్గిస్తువద్తున్నదని ఆరోపించారు. 2025-26 సంవత్సరానికి గాను 84,429,39 కోట్లను మాత్రమే కేటాయించిందని కేవలం సరాసరి 40 నుంచి 50 రోజులే పనులు కల్పిస్తూ చేతులు దులుపుకుంటుందని అన్నారు.ఉపాధి హామీ పనులల్లో భారీగా అవినీతి జరుగుతుందని అహ్లూవాలియ కమిటీ జరుగుతున్న అవినీతిని బయటపెట్టిందని అయినా అవినీతి,అవకతవకలను అరికట్టలేక పోయిందని అన్నారు. అవినీతి,అవకతవకలను అరికట్టకుండా నిర్లక్ష్యం చేస్తూ,బడ్జెట్ లో నిధులను కోతలు కోస్తూ,ఎండ వేడికి ఎలాంటి నీడనిచ్చే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వడదెబ్బతో నిరసించి పడిపోయినటువంటి కూలీలకు ప్రాథమిక చికిత్స చేయకుండా చల్లదనానికి మజ్జిగ, ఓ ఆర్ ఎస్,గ్లూకోజ్ ప్యాకెట్లు తదితర సదుపాయాలను పని స్థలాలలో ఏర్పాట్లు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు 600/-సంబంధం లేకుండా ఇవ్వాలని,సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని జనార్ధన్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో పాటు, ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్ష పతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,నాయకులు యెలగంధుల సిద్దులు,మారుజోడు కుమార్,కల్లెపు శంకర్,కుకుంట్ల భిక్ష పతి, వడ్డేపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా పరిశీలన



బోథ్, మే 14, తెలంగాణ పత్రిక:బోథ్ మండల కేంద్రంలోని నారాయణపూర్ అందూర్ బిర్లాగొంది గ్రామాలలో త్రాగునీటి సరఫరా వనరులను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలలో క్రమం తప్పకుండా మిషన్ భగీరథ నీరు అందించాలని సూచించడం జరిగిందని అన్నారు. అనంతరం కుచలాపూర్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందని, ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించడం జరిగిందని అన్నారు. నాలుగు అంచలలో ప్రభుత్వం ఆర్థిక సహాయం విడుదల చేస్తున్నందుని, దశల వారిగా నిర్మాణం పూర్తి చేయుటకు ప్రణాళిక వేసుకోవాలని తెలపడం జరిగిందని తెలిపారు.

## ఉపాధి హమి కూలీలకు

# రైతు భీమాను వర్తింప చేయాలి

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, మే14(తెలంగాణ పత్రిక):జాతీయ గ్రామీణ ఉపాధి హమి కూలీలకు రైతు భీమా పథకాన్ని వర్తింప చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. అక్బర్ పేట భూంపల్లి మండలం పొతారెడ్డిపేట గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన బ్యాగరి చంద్రవ్వ, దేవవ్వ, గాయపడ్డ లాస్య కుటుంబాలను బుధవారం డిబిఎఫ్ బృందం పరామర్శించింది.ఈ సందర్భంగా డిబిఎఫ్ నేత పి.శంకర్ మాట్లాడుతూ కూలీలకు భీమా సౌకర్యం లేక సామాజిక భద్రత కరువైనదన్నారు.కూలీ భీమా ను ప్రవేశ పెట్టాలని కోరారు. ఎపిఓ కు శంకర్ ఫోన్ చేసి నష్టపరిహారాన్ని త్వరగతిన చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నేత దుబాషి సంజీవ్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, మాజీ యంపిటిసి చంద్రసాగర్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను కళాకారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆట పాటల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాలను ప్రజలకు ఆట పాటల ద్వారా గత నెలలో దాదాపు 15 రోజుల పాటు తెలియజేయడం జరిగిందని, కళాకారుల సేవలు సంతృప్తిగా ఉన్నాయని కలెక్టర్ అన్నారు. కళాకారులు చేసిన సేవలను గుర్తించి బుధవారం తన ఛాంబర్ లో శాలువలతో సత్కరించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి



కొండపాక, మే 14, (తెలంగాణ పత్రిక):నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య సమస్య ఏర్పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ దుద్దెడ గ్రామ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్ తో కలిసి ఆయన పలువురు లబ్ధిదారులు ఆత్కూరి సుధాకర్ 42,000, దయ్యాల అండాలు 17,500, జక్కుల లక్ష్మీ 24000, ఇద్దుమ్ కరుణాకర్ 20500 లకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలు ఏదైనా అనారోగ్య బారిన పడితే లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి ఆర్థిక ఇబ్బందును ఎదుర్కొంటున్నారని, అలాంటి వారు అనారోగ్య సమస్య ఏర్పడినప్పుడు వైద్య ఖర్చులకోసం ఆస్పత్రిలో ఉన్నప్పుడు అయితే ఎల్ఓసి ద్వారా డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆ ట్రీట్మెంట్ కయ్యే ఖర్చును ఆర్థిక సహాయంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ఎండి ముగ్ధుమ్, జక్కుల రాకేష్ యాదవ్, దయ్యాల నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయులు, ఆప్తుల మధ్య ఘనంగా

# లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు





మెదక్ జిల్లా చేగుంట మండలం మే 14 (తెలంగాణ పత్రిక) చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవెనలు అందించిన ప్రముఖులు తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో నిరుపేదలకు 12 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ మెదక్, చేగుంట, తూప్రాన్, 8వ వార్డు, గీతారెడ్డి కాలనీ, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్,ఆత్మీయులు, ఆప్తుల ఆశీర్వాదాల మధ్య లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. తూప్రాన్ మున్సిపల్, పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి. ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యరాజు కు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదిస్తున్నాను అని అన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ నీ కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ మాట్లాడుతూ ఎన్నటికీ తరగని ఆయురారోగ్యంతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ 41 ఏళ్లు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగుతున్న భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 42వ నూతన వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంలో భాగ్యరాజు నూతన భావాలకు, సరికొత్త ఆలోచనలకు బాటలు వేయాలని ఆశీర్వాదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఒక నూతనత్వాన్ని అపాధించుకుంటూ ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్యంగా అష్టఐస్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ ముందుగా కేక్ కట్ చేయించి, తలపాగా ధరించిపిచ్చి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ బర్త్ డే భాయ్ భాగ్యరాజు కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ గా, ఎంపీటీసీ గా సేవలందించిన మహనీయుడని వారి సేవలను శ్లాఘించారు. నేడు మరో అడుగు ముందుకు వేసి తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ లో 8వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తూ అస్ప్రాధించారు. భాగ్యరాజు వేసే ప్రతి అడుగు, గడిపే ప్రతి ఘడియ, పలికే ప్రతి పలుకు, చేసే ప్రతి చర్య ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వడియారం సర్పంచ్ నర్సింలు, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, హజార్, సమీర్, గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, రాము, ఆకుల కుమార్, బల్ రాంరెడ్డి, మంజు బేరి నాగరాజ్. శేకులు యాదవ్, ఇస్లాంపూర్ వెంకటేష్, అచ్యుత్ రెడ్డి, హరిహర ప్రింటింగ్ ప్రెస్ యాజమాని, జర్నలిస్ట్ మచ్చ యాదగిరి, దొంతి యాదగిరి, డి.సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, లంబ వెంకటేష్, తాటి విశ్వం, కిష్టాపూర్ రవి, అరిగే శ్రీనివాస్, రమేష్ యాదవ్, మోటార్ మెకానిక్ లయన్ రావు, బోయినీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల కళ్యాణిఖనీ మందమర్రి స్వర్ణోత్సవాల లోగోను ఆవిష్కరించిన చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్

కొత్తగూడెం టౌన్ మే 14 ( తెలంగాణ పత్రిక): 1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణి ఖనీ ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది . ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదాల్లో స్థిరపడ్డారు సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారు. ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, మరియు దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు . ఈ పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్స వాల లోగోను సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ బలరాం ముఖ్యఅతిథిగా విచ్చేసి లోగోను వారి చేతులు మీదుగా ఆవిష్కరించినారు . ఈ కార్యక్రమంలో వారితోపాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎల్ వి సూర్యనారాయణ డైరెక్టర్ ( పా) మరియు సింగరేణి ఎద్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ గారు అయినా శ్రీ కే వెంకటేశ్వర్లు, సింగరేణి



ఎద్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీ సునీల్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డైరెక్టర్ ( పా) మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎస్ శ్యాంసుందర్ ని హెడ్మాస్టర్ శ్రీ జే పురుషోత్తంని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రధానోపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారు

### విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు



మే 14 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ, అదనంగా మహిళలకు ఉచిత రవాణా, గృహాలకు 200వరకు ఉచిత యూనిట్ల విద్యుత్, సిలిండర్ 500 లకే, సన్న రకాలకు 500 బోనస్ అందిస్తోంది.ఏ రాజకీయ పార్టీ కూడా రుణ మాఫీ గురించి ప్రస్తావించడం లేదు. కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే 21 వేల కోట్ల తో రుణ మాఫీ చేసినం.రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం.ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో కల్లం కాడ వడ్లు తూకం వేయడం తెరపైకి తీసుకు వచ్చారు.రాష్ట్ర స్థాయిలో ఈ ఏడాది 45 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించింది. గతేడాది కేవలం 30 లక్షల ధాన్యం సేకరణ చేశారు.జగిత్యాల జిల్లా లో 2,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినం.ధాన్యం సేకరణలో రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం డబ్బులు 48 గంటల్లో చెల్లిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పారదర్శకంగా అర్హతకు అనుగుణంగా అందరికీ రేషన్ కార్డు ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కేవలం 55 లక్షల రేషన్ కార్డులకే అనుమతి ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తెల్ల రేషన్ కార్డు కు ప్రాధాన్యత పెరిగింది.ప్రభుత్వం అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలుకు, ఆరోగ్యశ్రీ, సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కొలబద్ద కానుంది.అందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజా పాలనలో దరఖాస్తుచేసుకున్న ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న జారీ చేస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగింది.అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో రేషన్ కార్డు రాని వారు మా దృష్టికి తీసుకు రావాలని సూచించారు.రేషన్ కార్డు తో నిత్యాసర వస్తువులు అందించనున్నాం. జగిత్యాల లో మామిడి మార్కెట్ కోసం 25 ఎకరాలు కేటాయించి, ఏర్పాటు చేసినం.స్థానిక రైతులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా మామిడి మార్కెట్, రైతులకు, కూలీల కోసం ఏర్పాటు చేసినం.మామిడి మార్కెట్ లో వేలం నిర్వహిస్తే మామిడి రైతులకు మేలు జరుగుతుంది అని కలెక్టర్ కు విన్నవిస్తే కలెక్టర్ మామిడి మార్కెట్ సందర్శించి, ఆదేశాలు జారీ చేశారు.మార్కెట్ లో కామన్ ప్లేస్ లో మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో వేలం నిర్వహించాల్సి ఉన్నా, మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లప్తత తో రైతులు నష్టపోతున్నారు.మార్కెటింగ్ ఫీజు 4 ఉంటే, 10 రూపాయలు వసులు చేస్తున్నారు. ఇదేమిటని అధికారులను అడిగితే మా దగ్గరికి ఎవరు రావడం లేదు అంటున్నారు.మామిడి లో నాణ్యత ప్రమాణాల కోసం గ్రేడింగ్ పేరిట మరో 10 శాతం వసూలు చేస్తున్నారు.మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించాల్సిన వేలం ట్రేడర్ల వారి దుకాణాల ఎదుట వేలం నిర్వహిఅంటున్నారు.జిల్లా కలెక్టర్ మామిడి మార్కెట్ను సందర్శించిన తర్వాత కూడా మార్కెట్ లో అవకతవకలు అరికట్టకపోతే ఎలా.మామిడి మార్కెట్ లో అవకతవకలు అరికట్టేందుకు రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేయాలి.మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో కామన్ ప్లేస్ లో వేలం నిర్వహించాలి.సీఎం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారు. అధికారులు నిత్యం సమీక్షలు చేస్తున్న మార్కెటింగ్ శాఖలో చలనం లేకపోవడం దురదృష్టకరం. మామిడి మార్కెట్ లో అవకతవకలకు జిల్లా మార్కెట్ శాఖ అధికారి, మార్కెట్ శాఖ కార్యదర్శి బాధ్యులు మామిడి మార్కెట్ ను పర్యవేకించేలా ఆర్డీఓ కు బాధ్యతలు అప్పగించాలి. మామిడి రైతులు నష్టపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలి కమిషన్ 4 శాతానికి మించకూడదు.సూట్ 5 శాతం కు మించకూడదు.తక్ పట్టి వెంటనే జారి చేయాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన

### - అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 14:అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి



అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

## కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్/డిపార్ట్మెంట్లలో విధులకు గైరహాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహణ



కొత్తగూడెం టౌన్ మే 14 ( తెలంగాణ పత్రిక) తేదీ.14.05.2025 న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఉదయం 10.00 గంటల నుండి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరు హాజరవుతున్న ఉద్యోగులకు విధులకు హాజరవ్వాలని కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విధులకు గైర్హాజరు అవుతూ ఈ సంవత్సరం 2025 లో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడానికి ఈ కౌన్సిలింగ్ కు పిలవడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కు 295 ఉద్యోగులను కౌన్సెలింగ్ కు పిలవడం జరిగిందని, వారిలో కౌన్సిలింగ్ కు 140 మంది ఉద్యోగులు హాజరైనారని, హాజరైన ప్రతి ఉద్యోగి గైర్హాజరు అవుటకు గల కారణాలను జిఎం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు అలాగే మెడికల్ కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగులను సంబంధిత అధికారులతో వారి ఆరోగ్య స్థితిగతులను మెడికల్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ చేయించాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత అధికారులు, మెడికల్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, గైర్హాజరుకు కారణాలు అడిగి తెలుసుకొని, గైర్హాజరు వలన వారికి, వారి కుటుంబాలకు, మరియు సంస్థకు కలిగే నష్టాలను వివరించి రోజువారీగా విధులకు హాజరవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివైఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, కే.దేవదాస్, డి. విజయ సందీప్, జి.సంఘమిత్ర, షకీల్, కావ్య, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యా, ఉపాధి సమస్యలపై ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం..!

### జనగాం రాజ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

హుస్నాబాద్ ప్రతినిధి మే 14 (తెలంగాణ పత్రిక) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థ పై అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక కార్యకలాపాల పై ఏఎస్ఐఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జనగాం రాజ్ కుమార్ ఆరోపించారు ఈ నెలమే 15 నుండి,18 వరకు తిరుపతిలో జాతీయ మహాసభలు జరుగుతాయని ఆయన అన్నారు.తిరుపతిలో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. వేలాది మంది యువతి యువకుల తో భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని 16,17,18 తేదీ లలో ప్రతినిధుల మహా సభ జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై మరియు విద్య మరియు ఉపాధి అవకాశలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ మహాసభలకు ఏఐవైఎఫ్



రాష్ట్ర సహా కార్యదర్శి కనుకుంట్ల శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణపల్లి యుగేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్,జిల్లా నాయకులు బిచ్చల శ్రీనివాస్, ఎలిగేటి రాజశేఖర్ మరియు తరలి వెళ్లారు.

# సోనాల మండలంలో మాభూమి రథయాత్ర



బోథ్,మే 14,తెలంగాణ పత్రిక: సోనాల మండల కేంద్రంలో గురువారం ఉదయం10-00 గంటలకు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర సభ ఉంటుంది %దీజ రాజ ూ% ప్రజలకు అధికారాన్ని సాధించడమే కాకుండా అణగారిన పేద వర్గాలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లును ప్రభుత్వంతో కొట్లాడి సాధించేందుకే మా భూమి రథయాత్రను డాక్టర్ విశారదన్ మహరాజ్ చేపట్టినట్లుగా తెలుపుతున్నామన్నారు. మా భూమి రథయాత్ర సారధి డాక్టర్ విశారదన్ మహరాజ్ ఈ సభకు హాజరుకానున్నారు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరురు. గ్రామ గ్రామాన నెలకొని ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్ తో ముఖ్యమంత్రితో పరిష్కరించేందుకే మా భూమి రథయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు కొండమడుగు గణేష్ మహారాజ్ కొమరం మాణిక్ రావు తుడసం విశ్వనాథ్ గణేష్ మాడవి నాగేష్ కడప జంగు బాబు మాత్రం తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు అండగా భరోసా సెంటర్ లు సేవలు

## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ )జిల్లా ప్రతినిధి: 8మంది బాధిత మహిళలకు ఒక్కొక్కరికి 5,000 రూపాయల చెక్కులు. బాధిత మహిళలు, పిల్లలకి అండగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు. లైంగిక దాడికి గురైన మహిళలకు మరియు బాలికలకు అండగా భరోసా సిబ్బంది పని చేయడం జరుగుతుందని అన్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ద్వారా వచ్చిన విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ ను బాధిత మహిళలైన 8మందికి ఒక్కొక్కరికి 5,000 రూపాయల చొప్పున 8 చెక్కులను, (మొత్తం 40,000 రూపాయలు) బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అందించారు. కేసులలో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. 161 %ఎతీ.జూ.ఎ%/180 బిఎన్ఎస్ఎస్,164 %ఎతీ.జూ.ఎ/ 183 దీచీూా% స్టేట్మెంట్ రికార్డింగ్లో సపోర్ట్ ఇవ్వడం జరిగింది. మెడికల్ ఎగ్జామినేషన్ లో కూడా బాధితులకు అండగా ఉ ఒడడం జరిగింది. భరోసా ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. భరోసా సెంటర్ ద్వారా పోలీస్ సేవలు, కౌన్సిలింగ్, వైద్య మరియు న్యాయ సేవలు అందించడం



జరుగుతుంది . భరోసా సెంటర్ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో మహిళలకు, చిన్న పిల్లలకు బాధింపబడినట్లైతే తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఎవరైనా బాధితులు ఉ న్నట్లయితే 8712670561 నెంబర్ లేదా డయల్ 100 ద్వారా భరోసా కేంద్రాన్ని సంప్రదించగలరని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఆర్. ప్రభాకర రావు, భరోసా సెంటర్ ఇంచార్జ్ మహిళా ఎస్సై తిరుమల, లీగల్ సపోర్ట్ పర్సన్ శైలజ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలి

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం..



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 14. :పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో ఏడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో అఖండ శివనామ సప్తః పరమ పరాయాణ శివాలయ శిఖర స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని గ్రామ ప్రజలకు సూచించారు. పొతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామానికి ఆదర్శ గ్రామముగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడడం జరుగుతుందని సభలో పేర్కొన్నారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ కోటగిరి మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గంగాధర్ మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా కొనుగోలు చేస్తున్నాం

## ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 14 ( తెలంగాణ పత్రిక) :గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 2022-23 లో 11 వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023-24 లో 28 వేల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లింపులు చేయగా ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82% చెల్లింపులు పూర్తి చేశామన్నారు.మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో

STATEMENT SHOWING DAILY PADDY PROCUREMENT DETAILS AS ON 13.05.2025

| S.No | Particulars | Season | | |
|---|---|---|---|---|
| | | Rabi 2022-23 | Rabi 2023-24 | Rabi 2024-25 |
| 1 | No.of PPC Centers Opened | 303 | 311 | 333 |
| 2 | Paddy Purchased As on Date | 88930.250 | 211449.660 | 218392.260 |
| 3 | No.of Farmers | 11026 | 28427 | 29206 |
| 4 | Value of Paddy (in Crs.) | 182.61 | 464.14 | 504.12 |
| 5 | Amount Paid to Farmers (in Crs.) | 19.89 | 334.45 | 411.02 |
| 6 | % of Payment | 11% | 72% | 82% |

చెల్లిస్తున్నామని తెలిపారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత...

## వీణవంక ట్రైనీ ఎస్సై సాయి కృష్ణ..



వీణవంక ప్రతినిధి, మే 14( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి పరిసరాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ట్రైనీ ఎస్ఐ సాయికృష్ణ గుర్తించి, పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ట్రాక్టర్ ఓనర్ల వివరాలు చెవుల సంపత్ , వేల్పుల కనకరాజు ఈ సందర్భంగా ఎస్ఐ సాయికృష్ణ మాట్లాడుతూ ం "ఇలా చట్టవిరుద్ధంగా ఇసుక తవ్వకం చేసి తరలించడం నేరం. అక్రమ ఇసుక రవాణాలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి చర్యలు పర్యావరణానికి హానికరమైనవే కాకుండా, ప్రభుత్వ నిధులకు కూడా నష్టం కలిగిస్తాయి. ప్రజలు ఇసుక చోరీ వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎవరైనా ఇలాంటివి చేస్తూ కనిపిస్తే, వారి మీద నేరపూరిత చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవించి, సహకరించాలని పోలీసులు కోరారు. ఎటువంటి నేరానికి పాల్పడిన వీడియో తీసి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - ప్రమాదాన్ని అరికడదాం:ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




కోదాడ : మే 14 (తెలంగాణ పత్రిక ) రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లోని సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమ మన అందరి బాధ్యత

## - ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా కల్పించాలి-ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి- డిసెంబర్ నాటికి సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిర్మూలించేలా కార్యాచరణ

ఎద్దపల్లి,ప్రతినిధి మే 14 (తెలంగాణ పత్రిక) : మన గ్రామ పంచాయతీలలోమల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారంహొ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మన గ్రామాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లైన ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారుకేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు.పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలన్నారు.గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో



చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామాలలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకులు కిషన్ స్వామి ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు,ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలకు వాలీబాల్ కిడ్స్ పంపిణీ ...



వెల్దుర్తి, మే 14, (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నటువంటి వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు వాలీబాల్ కిడ్స్ జిల్లా యువజన క్రీడోత్సవాల శాఖ అధికారి దామోదర్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాలను సందర్శిస్తూ ప్రభుత్వ నుండి వచ్చినటువంటి క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు సూచించారు ప్రస్తుతం గోమారం పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నటువంటి మహేందర్ గౌడ్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిత పరంజ్యోతి, కే రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు ప్రతి మండలంలో ఆయా క్రీడాలకు సంబంధించిన శిక్షణ శిబిరాలను ఆయా చుట్టుపక్కల గ్రామాల 14 సంవత్సరాల లోపు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు



ఏటూరునాగారం(ములుగు) మే14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లా రామప్ప ఆలయానికి ప్రపంచ సుందరిమణులుచేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలునిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించిమంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.లి

# ఝాన్సీ కంటోన్మెంట్ ఆర్మీ జాయింట్ కమాండ్ ఆఫీసర్గా ప్రమోట్ అయిన మెటుపల్లి వాసి

మెట్టుపల్లి, మే, 14 ( తెలంగాణ పత్రిక ):మెటుపల్లి పట్టణానికి చెందిన ఆకుల లక్ష్మీ-నర్సయ్య దంపతుల పెద్ద కుమారుడు అయిన ఆకుల ఆనంద్ 2005 వ సంవత్సరంలో ఆర్మీలో చేరి గత 20 సంవత్సరాలలో అంబలా, ఢిల్లీ,జమ్మూకాశ్మీర్, ఝాన్సీ, హర్యానా, చండీగఢ్, లేహ్, లద్ధాక్, ఝాన్సీలో వివిధ హోదాలలో పనిచేసి ఈరోజు ఝాన్సీ ఆర్మీ కంటోన్మెంట్ జూనియర్ కమాండ్ ఆఫీసర్గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు కుటుంబసభ్యులు ఎంతో సంతోషపడ్డారు.అంతేగాక మన ప్రాంత వాసి ఆర్మీలో ఉన్నత స్థానం పొందటం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కష్టపడి ఈ స్థాయికి రావడం ఎంతో గొప్ప విషయమని ఇలాంటి వారిని చూసి స్థానిక యువకులు ఆదర్శంగా తీసుకుని దేశసేవకు ముందుకు రావాలని పలువురు పిలుపునిచ్చారు.ఇక వీరి కుటుంబ విషయానికి వస్తే తల్లిదండ్రులు ఆకుల లక్ష్మీ-నర్సయ్య మామూలు రైతులు నిరాక్షరాస్యులు అయినప్పటికీ వారి సంతానాన్ని ఎంతో



కష్టపడి చదివించారు.వీరి కూతురు ఆకుల మంజుల గవర్నమెంట్ టీచర్ గా, పెద్ద కుమారుడు ఆనంద్ ఆర్మీ ఆఫీసర్,చిన్న కుమారుడు ఆకుల ప్రవీణ్ అడ్వకేట్ పనిచేస్తున్నారు.కష్టపడి పిల్లలను ఈ స్థాయికి తీసుకువచ్చిన వారి తల్లిదండ్రులను పలువురు అభినందించారు.

# మనోహర్ - ఇందుమతి లను ఆశీర్వదించిన డాక్టర్ మట్ట దయానంద్

పెనుబల్లి, మే 14 (తెలంగాణ పత్రిక):పెనుబల్లి మండలం, భువనపాలెం గ్రామానికి చెందిన మాధగొని రామారావు - రాధ ల కుమారుడి వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు మనోహర్ - ఇందుమతి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కెన్ దెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ ద్వారా అల్పాహార వితరణ

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 14:రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కార్యదర్శి ,బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి జన్మదిన%శీ% సందర్భంగా బుధవారం రాజరాజేశ్వరీ లైన్స్ క్లబ్ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ లో అవసరార్థులకు అల్పాహార వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్స్ రావికంటి కృష్ణ కిషోర్, అరి కొంతరవీందర్ రెడ్డి, చాడమల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి పాల్గొన్నారు, జన్మదినం పురస్కరించుకొని బి జె పి,జిల్లా అధ్యక్షులు గంగాడికృష్ణారెడ్డి, నాయకులు బోయిన్పల్లి ప్రవీణ్ గౌడ్, గుగ్గిల రమేష్, ఏన్నం ప్రకాష్, జాడి బాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, బండ రమణారెడ్డి, సెల్ నాయకులు గంటల నరసింహారెడ్డి, కొండం వెంకటరెడ్డి, బొంగోని పరశురాములు, తిరుమల్ రెడ్డి, బండ రాకేష్, శుభాకాంక్షలు తెలిపారు



# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మెదక్ జిల్లా వైస్ చైర్మన్ గా మల్లేష్ యాదవ్



వెల్దుర్తి, మే 14, (తెలంగాణ పత్రిక):జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ( నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా వైస్ చైర్మన్ గా మల్లేష్ యాదవ్ కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు కు, జాతీయ వినియోగదారుల ఫోరం ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్ కు, మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెదక్ జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మల్లేష్ యాదవ్ ను పలువురు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీరప్ప స్వామిని దర్శించుకున్న బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్



కరీంనగర్ టౌన్, మే 14(తెలంగాణ పత్రిక) మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీరప్పస్వామి బోనాల పట్నాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీరప్ప స్వామి దేవాలయానికి బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాపాక ప్రవీణ్ ను కురుమ సంఘం నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు గుండేటి లక్ష్మీనారాయణ, మాజీ ఉప సర్పంచ్ తోంటి అశోక్, తోంటి ఓదెలు, కొయ్యడ వెంకయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ 15 వ వార్షికోత్సవ మహోత్సవము..

### - శ్రీశ్రీశ్రీ జమదగ్ని మహర్షి రేణుక మాత కళ్యాణ మహోత్సవాని అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలి..

### - ఆలయ అర్చకులు పంతులు నెమలికొండ బాలు శర్మ



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 14 :-ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో స్వస్థ శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం వైశాఖ మాస బహుళ తాది యా నేడు 15 నా గురువారం 12 :02 నిమిషాలకు జస్ట్ నక్షత్ర యుక్త కర్కట లగ్న సుముహూర్త నా అదిలాబాద్ పట్టణం లో సాయి నగర్ కాలనీలో ఉన్న శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని మహర్షి రేణుకా మాత ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ఈ కార్యక్రమము ఆదిలాబాద్ గీతా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు పంతులు నెమలికొండ బాలు శర్మ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ముందుగా విగ్నేశ్వర పూజ. పుణ్యాహావాచనం. రక్షాబంధనం. రిత్విక వందనం. పంచగవ్య ప్రశానం. అష్ట కలశ స్థాపనం. అమ్మవారికి అభిషేకం. అమ్మవారి శాంతి కళ్యాణము. హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాదం. అన్నదాన కార్యక్రమము. జరుపబడుతుందని. అమ్మవారి కళ్యాణమునకు భక్తులందారు అధిక సంఖ్యలో వచ్చేసి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆదిలాబాద్...

# ఆపదలో అండగా..



గుండాల, తెలంగాణ పత్రిక: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నీరటి సీమోన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా గ్రామస్తుల సహకారంతో 13,000/-, తండ్రి మరణంతో విషయం తెలుసుకున్న 2005-06 పదవ తరగతి చైతన్య బాల్య స్నేహితులు దుర్గా ఉత్సవ కమిటీ తుర్కలశాపురం ఆధ్వర్యంలో5000/- గుండాల మండల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 5000/- మృతుని కుటుంబానికి 23,000/- ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మాజీ ఎంపీటీసీ కొర్న.నరేష్, వంగూరి. అనిల్, బోనాసి కొండయ్య, పొన్నగాని సమ్మయ్య, పురుగుల మచ్చగిరి, కునగళ్ల ఎల్లయ్య, నర్సయ్య, పురుగుల లింగస్వామి, వంగూరి మనోజ్, దిలీప్, నరేష్, పొన్నగాని శ్రీకాంత్, రావులకోలు రమేష్, మల్యాల సహదేవ, జక్కుల లింగస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ను తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆత్మ కమిటి చైర్మన్ బత్తుల వీరయ్య



సుజాతనగర్ మండలం మే 14( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ఇది ఎంతవరకు సమంజసమో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పలు అభివృద్ధి పనులలో భాగంగ ఒడ్డుగూడెంలో శంకుస్థాపన చేసి శిలా ఫలకం అప్పటి ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన దిమ్మ కు శిలా ఫలకాన్ని తొలిగించి, ఇప్పటి ప్రోటోకాల్ గ్రానైట్ రాయిని అతికించడం జరిగింది. ఇది కరెక్ట్ కాదు. వెంటనే టిఆర్ఎస్ పార్టీ శిలా ఫలకం ప్రోటోకాల్ రాయిని దానికి అతికించి మీరు కొత్త శంకుస్థాపన దిమ్మ కట్టుకోవాల్సిందిగా కోరుచున్నాము లేనిచో మా టిఆర్ఎస్ పార్టీ తరపున మీ మున్సిపల్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని తెలియజేస్తున్నంకొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య తెలిపారు

# సిపిఐ అసిఫాబాద్ మండల మహాసభను జయప్రదం చేయండి...



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ,(తెలంగాణ పత్రిక,) ఈనెల 17వ తారీఖున శనివారం రోజున అసిఫాబాద్ మండల కేంద్రంలో జరిగే సిపిఐ మండల మహాసభలో ప్రతినిధులంతా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి పార్టీ శ్రేణులను కోరారు. ఈరోజు అసిఫాబాద్ మండలంలోని అసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధి సందీప్ నగర్ 1, 2 శాఖల మహాసభలను నిర్వహించుకోవడం జరిగింది. సందీప్ నగర్-1 శాఖ కార్యదర్శి తాల్లపెల్లి దివాకర్, సందీప్ నగర్ -2 శాఖ కార్యదర్శి గోనె గణేష్ జెండావిష్కరించి శాఖ సభలను ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరి చిరంజీవి మండల కార్యదర్శి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పేద ప్రజల హక్కుల కోసం, భూమికోసం భుక్తి కోసం పోరాటం చేస్తున్నదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందని ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేసే పార్టీ ఒక సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు డోన్నాజీ, మండల కౌన్సిల్ సభ్యులు, శాఖ సభ్యులు సిద్దక్క, రాపర్తి భాస్కర్, మహేష్,సంతోష్,షబ్బీర్,సుధాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ వాసుల సహకారంతో వేములవాడ పట్టణం బంద్ విజయవంతం..





### - నిధులే లేనపుడు అభివృద్ధి ఎలా చేస్తారు..?

### - 60 ఏళ్లు అధికారం లో ఉన్నపుడు ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదు..?

వేములవాడ, మే,14, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ ప్రజల సహకారంతో బంద్ విజయవంతంగా ముగిసిందని ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం దగ్గర నిధులే లేవని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినప్పుడు ఆలయ అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజన్న ఆలయం మూసివేస్తే పరివార దేవతమూర్తుల విగ్రహాలను, కోటిలింగాలను తొలగించకూడదని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి మ్యాప్ ఇంకా విడుదల చేయకపోవడంతో ఇలా అభివృద్ధి చేస్తారు అనే సందేహం భక్తుల్లో నెలకొంది అన్నారు. వ్యక్తిగత ప్రతిష్ట కోసం పనిచేస్తున్నారు తప్ప.. రాజన్న పై భక్తితో కాదని విమర్శించారు. 60 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, రాపెల్లి శ్రీధర్, నిమ్మశెట్టి విజయ్, తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల ఏఎంసి కి రూ. రెండు కోట్ల 30 లక్షలు మంజూరు



సిరిసిల్ల టౌన్ మే 14తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా సజాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సీసీ రోడ్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిధులు మంజూరు చేశారు. హైదరాబాదులో మంత్రి తుమ్మల ను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ నేల నరసింహ గౌడ్ కమిటీ డైరెక్టర్ లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కి సిసి రోడ్ కాంపౌండ్ వాళ్ళ కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. దీనితో మంత్రి వెంటనే స్పందించి సీసీ రోడ్డుకు నిర్మాణానికి ఒక కోటి 30 లక్షలు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కోటి రూపాయలు కేటాయిస్తూ నిధులు మంజూరు చేశారని ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్షాన చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి సిఐటియు





సంగారెడ్డి మే 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నాలుగు లేబరు చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు మల్లేశం కోరారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో సమ్మె పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని తెలిపారు. వ్యతిరేక విధానం అంటే పనిచేస్తున్న కార్మికులకు భద్రత లేకుండా పోతుందని ఇలాంటి చట్టాలను కేంద్రం తీసుకురావడం చట్ట విరుద్ధమని కార్మికుల అందరం కలిసికట్టుగా పోరాడి ఇలాంటి చట్టాలను తీసుకురాకుండా చేయాలని ఆయన తెలిపారు. కేంద్రం చేస్తున్నటువంటి పనుల వల్ల పలు కంపెనీలకు నష్టం వాటిల్లే పరిస్థితి కూడా ఉంది అలాగే కార్మికులకు తీరని లోటు కార్మికులందరూ కలిసికట్టుగా 20 తారీకున నిర్వహించే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షులు బాగా రెడ్డి పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి...



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని, గూడూరు మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నడుపుతున్న కొనుగోలు కేంద్రం వద్ద, హమాలీ కార్మికుల వద్దకు వెళ్లి ఈనెల 20 తారీకున జరుగు సార్వత్రిక సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐసిటియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఎం సి పి ఐ (యు) జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ లు కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ఇరువురు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను, 46 కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా విభజించి, కార్మిక హక్కులను కాలరాస్తూ.. కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి, వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 18 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని, అన్ని కార్మిక సంఘాల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ(యు), ఏఐసిటియు నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, బందేలా వీరస్వామి, అమాలి కార్మిక సంఘ నాయకులు వాంకుడోత్ శ్రీనివాస్, ధరావత్ దేవేందర్, తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే కుష్టి వ్యాధి నివారణ...



భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 14 (తెలంగాణ పత్రిక)ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తపల్లి, భీమదేవరపల్లి, వంగర గ్రామాలలో కుష్ఠ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా స్థాయి నిపుణుల బృందం గ్రామాలను సందర్శించి, ప్రజల్లో కుష్ఠ వ్యాధి గురించిన అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఏప్రిల్ లో ఆశలచే జరిగిన సర్వే లో ఎవరైతే అనుమానిత కేసులు ఉన్నారో వారిని ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రటి, తెల్లటి, స్పర్శ లేని మచ్చలు ఉన్న అనుమానిత వ్యక్తులను పరీక్షించి, అవసరమైన వైద్యం అందించడం జరిగింది. అలాగే, వాడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సంరక్షణ చర్యలపై సైతం వివరంగా ప్రజలకు తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యాధికారిడి డి హెచ్ ఈ ఓ శ్రీనివాస్, వంగర వైద్యులు డా. రెహమాన్, డా. రుబీనా, డా. దినేష్, డా. రాజశేఖర్, సూపర్వైజర్ మోహన్, స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గ్రామ స్థాయిలో ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో చైతన్యం మరింత పెరుగుతుందన్నారు.

# ఉమ్మడి జిల్లాల్లో ఇష్ట రాజ్యాంగ కల్తీకల్లు అమ్మకాలు

## పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ



పరకాల నియోజకవర్గం మే 14 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండల కేంద్రానికి చెందిన కోల వేణు శారద దంపతుల చిన్న కూతురు అశ్విని పెళ్లి ఖర్చుల సహాయార్థం, అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ – గీత దంపతులు రూ5000/– ల ఆర్థికసహాయాన్ని పంపించగా గీసుకొండ సామాజిక సేవా బృందం కన్వీనర్ కర్ణకంటి రాంమూర్తి, అట్టి నగదును పెళ్లి కూతురు తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్దలు కోల కృష్ణమూర్తి, శోభ, సుజాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 14 మే( తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ కమిటీలకు సంబంధం లేకుండా, మాజీ కౌన్సిలర్లు, అధికార పార్టీ నాయకులకు సంబంధించిన అర్హులు కాని వారికి ఇండ్లు మంజూరు చేశారని, ఎంపిక విషయాలలో భారీగా అవకతవకలు జరిగాయని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్నిపురస్కరించుకొని ఇందిరమ్మ ఇంటి ఎంపిక విషయాలలో ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకొనకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ యాదవ్, గూడ విజయ, గుంపుల మహేష్ మరియు రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభం రోజు పుస్తకాలు విద్యార్థులకు అందించాలి.



సంగారెడ్డి మే 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రారంభం జూన్ 12వ తేదీన పుస్తకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఆర్ జె డి విజయలక్ష్మి సూచించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డి ఈవో కార్యాలయంలోని పుస్తక కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండలాలకు పుస్తకాలు త్వరగా పంపిణి చేయాలని ప్రారంభం నుంచి పుస్తకాలు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకునేలా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులలో నైపుణ్యతను పెంచి పరిశీలించి ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యార్థులకు అరటిపళ్ల పంపిణీ



నిర్మల్ జిల్లా :– ప్రతినిధి– సాయన్న )మే 14 తెలంగాణ పత్రిక జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య రీత్యా పండ్ల పంపిణీ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.

### - యధావిధిగా కొనసాగుతున్న లైసెన్స్ లేని కల్లు దుకాణ లు





కామారెడ్డి ,మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మేము మారం అంతే...!హోకల్తీ కల్లు దందా చేయకుంటే తాము పెట్టిన పెట్టుబడులు రావు, నిబంధన లు మాకు పట్టవు. పేద ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న ఎక్సైజ్ అధికారులు మరోవైపు ప్రభుత్వ ఉన్నతాధికారులు మరోవైపు కల్లుమూస్తే దారులకు కల్తీ కల్లు అమ్మకాలు చేపట్టవద్దని పదే పదే అవగాహన సదస్సులు వాల్పోస్టర్లతో గ్రామ గ్రామాన చైతన్యం కలిగిస్తుండగా కల్లు ముస్తేదారులు మాత్రం తమకేమి పట్టదని నిత్యం లక్షల లీటర్ల కల్తీకల్లును పేద ప్రజలకు అమ్ముతున్నారు.ప్రభుత్వం కల్తీ కల్లు, డ్రగ్స్, గంజాయి, వంటి మత్తు పదార్థాలను నిషేధించేందుకు మరోవైపు ప్రయత్నం చేస్తుంటే, కల్తీ క ల్లు మాఫి య మాత్రం తమకేమీ పట్టనట్లుగా గ్రామ గ్రామాన జోరుగా కల్తీ కల్లు విక్రయాలు చేపడుతున్నారు.హోకామారెడ్డి జిల్లా లోని పలు మండలాల్లో కల్తీ కల్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఇలాంటి ఆగడాల ను అరికట్టేందుకు మరోవైపు ప్రయత్నం చేస్తున్న కల్లుమూస్తే దారులు మాత్రం తమ కల్తీ కల్లు అమ్మ కాలు మాత్రం కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీకల్లు అమ్మకాల జోరు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్తీ కల్లు తొలగించాలని చాలా సందర్భాల్లో తెలియజేశారు. కానీ రాష్ట్రంలో కామారెడ్డి జిల్లాహోమొదటి స్థానంలో కల్తీకల్లు విక్రయాల్లో ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కల్లు డిపోలు అక్రమ కల్లు దుకాణాలు కామారెడ్డి ఉమ్మడిజిల్లా లోనే ఉండడం గమనార్హం.

### బడా బాబులు రాజకీయహోయకుల అండదండలే కారణం...

ఆయా మండలాల్లో కొందరు బడాబాబులు సిండికేట్గా ఏర్పడి కల్లు ముస్తేదారు లుగా అవతారం ఎత్తి ప్రాంతాల వారిగా ప్రాంతాన్ని బట్టి మధ్యతరగతి ప్రజలకు కల్తీ కల్లుఅంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారూ.హోగత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యంతో పాటు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో సాఫీగా సాగిన అక్రమ కల్తీకల్లు మాఫియా వ్యవస్థ ప్రస్తుతం లో కూడా కొత్త రూపు దాల్చింది.ఇంకేముంది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆయా మండలాల్లో యదేచ్ఛగా కల్తీ కల్లు విక్రయాల షాపుల సంఖ్య మరింతగా పెరిగింది. అనుమతులు లేకుండానే కల్తీ కళ్ళు విక్రయాలు ఎక్కడ పడితే అక్కడ అమ్మకాలు ఎక్సైజ్ , పోలీస్ అధికారులకు నెలసరి మామూలు ముట్టజెప్పి తమ వ్యాపారాన్ని కోన సాగిస్తున్నారు. కల్లుమూస్తే దారులలోమార్పు ఏమి కనిపించడం లేదు.ఈ సిండికేట్ ముఠా టార్గెట్ చేసుకొని చిన్న పిల్లలు సైతం ,ఆడవారికి సైతం విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు. 18 సంవత్సరాలు లోపు యువకులకు కల్లుహోవిక్రయించబడదంటూనే అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా అక్రమ అమ్మకాలు జరుపుతుండడం విశేషం.

### కల్తీ కల్లు అమ్మకాలు జోరు....

కామారెడ్డి జిల్లా లోని మండల కేంద్రాల తో పాటు గ్రామాలలో కూడా కనీసం కూరగాయల దుకాణం మొదలుకొని బట్టల షాపుల వరకు నిత్యవసర సరుకులు అమ్మినట్లు ఆయా గ్రామాలు, మండలాల్లో ఈ కల్తీకల్లుని అమ్ముతుంటారు. రోడ్ల వెంబడి ఫీవర్ కల్లు 200 నుంచి 500 వరకు కళ్ళు లొట్టిల పేరుతోవిరివిగా లభించే ఈ అక్రమ కల్తీ కల్లు విక్రయిస్తున్నారు.షాపుల ద్వారా ఈ కల్తీ కల్లు ద్వారానే ముఖం కడుక్కోవడం, పని పాటలు మాని అనేక కుటుంబాలు ఆర్థిక భారంతో రోడ్డున పడుతున్న సంఘటనలు ఆయా మండలాల్లో మనకు కనిపిస్తూనే ఉంటాయి. కల్తీ కల్లుకు బానిసై విద్య మానేసి, తమ ఆరోగ్యాలను చక్కటి భవిష్యత్తును తెలిసి తెలియకహో చిద్రం చేసుకుంటున్నారు.

### అధికారులకు పట్టింపేది..?

నేటి బాలలే రేపటి పౌరులు అనే కంటే నేటి బాలలే రేపటి కల్తీ కల్లు ప్రియు లు అన్న విధంగా మన తెలంగాణ రాష్ట్రం మా రక ముందే చోద్యం చూస్తున్న అధికారులకు తమ విధులు బాధ్యతను విధిగా గుర్తుచేసే చేస్తే సరి అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు బలహీనపడి పైన సందర్భాల్లో గత ప్రభుత్వ కాలంలో చూశాం కానీ ఇప్పటి ప్రభుత్వ కాలంలో ఇలాంటి విధానాలకు తావియ్యకుండా అధికారులను మేల్కొల్పడమే తమ బాధ్యతలను గుర్తు చేయడమే చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పట్టింపు లేని అధికారుల కారణంగా కల్తీకల్లు ప్రియుల జేబులు ఖాళీ కావడమే గాక వారి కుటుంబాలు రోడ్డున పడవడమే కాక చిన్నపిల్లలు ఆడవాళ్లు అని తేడా లేకుండా ఆయా మండలాల్లోనే ప్రజలు వారు బ్రతుకులు చిద్రమవుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా విరివిగా లభించే ఈ కల్తీ కల్లు మాఫియా దాహానికి చాటుమాటున ఆడవాళ్లు కూడా కల్తీకల్లుకు బానిసలు ఐ సంసారాలు వీడి బాధ్యతలు మరుస్తున్న సందర్భాలు మనకు కళ్ళముందు ఎన్నో ఎదురవుతూనే ఉన్నాయి.కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ ,బిచ్కుంద ,ఎల్లారెడ్డి కామారెడ్డి, నియోజకవర్గాలలోనీ పలు మండలాల్లో ప్రజలు ఈ విధమైన కల్తీ కల్లు మాఫియా దాహానికి ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. బాన్సువాడ డివిజన్ లో కల్తీ కళ్ళు సేవించి 90 మంది పైగా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డ విషయం అందరికీ తెలిసిందే, కామారెడ్డి జిల్లాలో వంద మందికి పైగా కల్తీకల్లుతో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది.ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి సైతం కామారెడ్డి జిల్లా కల్తీకల్లు పై సమీక్ష నిర్వహించడం విధితమే. సీఎం కల్తీకల్లు విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినప్పటికీ కల్తీ కళ్ళు మాఫియా లో మాత్రం ఎలాంటి మార్పు చేర్పులు కనబడడం లేదు గ్రామాల్లో సూర్యాస్తయం అనంతరం అనుమతులు లేని అక్రమ కల్తీకల్లు విక్రయ దుకాణాల ద్వారా కల్తీ కల్లు ఏరులైహోపారుతోంది.కల్తీ కళ్ళు అనుమతులు లేని షాపుల ద్వారా ఉదయం అమ్మకుండా సాయంత్రం అధికారుల అండదండతో అమ్మకాలు కొనసాగిస్తున్నారు, అనుమతులు లేని షాపులు గుర్తించినప్పటికిని కల్తీకల్లు విక్రయాలు ఆపలేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం. అనుమతులు ఉన్న షాపులలో ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు.అనుమతులు లేని దుకాణాల ద్వారా కల్తీకలను సాయంత్రం సూర్యాస్తమయంహోతర్వాత యదేచ్ఛగా విచ్చలవిడిగా కొనసాగుతున్నారు. అనుమతులు లేకుండా కల్లు విక్రయ దుకాణాలు ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నష్టం చేకూరడంలో అధికారుల పాత్ర కీలకం అని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.హో

### సెలవుల్లో ఎక్సైజ్ అధికారులు...

కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఎక్సైజ్ అధికారులు పలువురు సెలవులు పెట్టి వెళ్లారు. కల్తీ కల్లు విక్రయాలు అరికట్టాల్సిన అధికారులు ప్రజలను చైతన్యవంతం చేయాలని ప్రభుత్వం ఒకవైపు ఆదేశాలు జారీ చేసిన ఎక్సైజ్ అధికారులు పెడచెవిన పెట్టారు. కేవలం కళ్ళు దుకాణాలలో వాల్ పోస్టర్లు అంటించి చేతులు దులుపుకున్నారు.

### కల్తీ కల్లు అమ్మకాలు చేస్తే కేసులు...

కల్తీ కల్లు అమ్మకాలు చేపడితే కేసులు నమోదు మే కాకుండా ఆల్ఫాజూలం వంటి మత్తు పదార్థాలు కల్తీకల్లులో కలిపి అమ్మకాలు చేపడితే వారికి కఠినంగా శిక్షలు ఉంటాయని ముందుగానే ముస్తేదారులకు కల్లు గీత కార్మికులకు ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించామని చెప్తున్నారు. కల్తీ కల్లు విక్రయాలు మాత్రం అడ్డు అదుపు లేకుండా ఉమ్మడి జిల్లాలో ఇదే కల్తీ కల్లు దంద కొనసాగిస్తున్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### - కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



సదాశివపేట, మే 14,( తెలంగాణ పత్రిక )సమ్మె పోస్టర్ విడుదల సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తుందని, కార్మిక హక్కుల కోసం మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారుఈరోజు దేశవార్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సమ్మె గోడపత్రికను నంది కంది గ్రామంలో ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ దగ్గర విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులను కాల రాస్తుంది అన్నారు . స్వాతంత్రం రాకముందు పూర్వీకులు అనేక ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న చట్టాలు పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేస్తుంది అన్నారు 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు ఉంది అన్నారు బ్రిటిష్ వారి ఉన్న కాలంలోనే కార్మికులు పోరాడి ఈ చట్టాన్ని సాధించారు అన్నారు అనేక సంవత్సరాలు చరిత్ర ఉన్న కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుగా మార్చింది అన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు నిర్వీర్యం అవుతుంది అన్నారు సమ్మె చేసే హక్కు లేకుండా పోతుంది అన్నారు యజమానుల యొక్క దయ దక్షిణాలతో కార్మికులు బ్రతకవలసిన పరిస్థితి వస్తుంది అన్నారు ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం అమలు చేయాలని ఈ %ఏశీఎవ% లో ఉంది అన్నారు . పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు ఉండాలని నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోట్లను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఈ నెల 20న దేశవ్యాప్తంగా అన్ని దేశ కార్మిక సంఘాలు సమ్మె నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ సమ్మెలో ఈ ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ యూనియన్ నాయకులు వీరేశం చంద్రశేఖర్ జనార్ధన్ సాయిలు మొగులయ్య జోసఫ్. నాగ మల్లేష్, పాండు శంకర్ వినయ్ సాగర్ పాపిరెడ్డి గోపాల్ కెవి రావు బాబా విజయ్ చందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటు

### - టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
### - ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నేత విక్రమ్ రావుకు అక్షర నివాళి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 14:ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ.. తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయనకు పలవురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జర్నలిస్ట్ నాయకులు శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సురేష్, సుదర్శన్ రెడ్డి, సాయిల్ల దీక్షిత్, అక్కి అనిల్ కుమార్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కరుణాకర్ ను కలిసిన మాలమహానాడు సంఘం నాయకులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 14): ఖమ్మం వన్ టౌన్ సీఐ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి.కరుణాకర్ నుమాలమహానాడు సంఘం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా సీఐ ని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.సీఐ ని కలిసిన వారిలో మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,నాయకులు కరాటే వేణు,కళాంగి డేవిడ్, గుండు మాల అంజి రెంటాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 14): పాల్వంచ పట్టణం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి రంగయ్య మనమరాలు ప్రియాంక అనుదీప్ ల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ హాజరై కాబోయే వధువులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అలానే నామ సోదరులు నామ రామారావు, నామ సీతయ్య సతీ సమేతంగా పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. నామ తో పాటు వారి కుటుంబ సభ్యులు కమ్మ శ్రీనివాస్, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, నామ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.ముత్తినేని కుటుంబానికి నామ పరామర్శపాల్వంచ పట్టణం దమ్మపేట రోడ్డు సెంటర్లో ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా నామ వారి స్వగృహానికి వెళ్లి ముత్తినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, పాల్వంచ టౌన్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, పూసల విశ్వనాథం, వైరా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు, మహిళా నాయకురాలు సింధు తపస్వి తదితరులు వున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 14): ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన బొర్రా.ఉప్పలయ్య కుమారునీ వివాహ వేడుక కార్యక్రమం బైపాస్ లోనీ పి వి ఆర్ గార్డెన్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,కిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..



### - ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : మే 14 (తెలంగాణ పత్రిక )శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ప్రతిష్ట మహోత్సవం లో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగలాయికోట మాజీ సర్పంచ్ పొరల్ల ఉమా సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోండ్రు వెంకటరత్నం, శింగారెడ్డి, నారాయణరెడ్డి, ఎస్ అప్పిరెడ్డి, అల్లేబోయిన శివ, నూకల శీను, పోల్లా పూర్ణ వెంకటేశ్వర్లు తదితరులు మొగలాయికోట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### - ప్రభుత్వం నోటిఫై చేసిన వరి విత్తనాలనే వినియోగించేలా అవగాహన కల్పించాలి
### - వన మహోత్సవానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి
### - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 14: ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన (గుర్తించబడిన) వరి విత్తనాలనే జిల్లా రైతులు వినియోగించేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఎపిఓలు, సహకార శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఖరీఫ్ పంటల సాగు ప్రణాళిక, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ, రేషన్ (ఆహార భద్రత) కార్డుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, వన మహోత్సవం, రాజీవ్ యువశక్తి దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల ప్రగతిని కలెక్టర్ ఒక్కో మండలం వారీగా సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసారి ఖరీఫ్ లో జిల్లా వ్యాప్తంగా 5.62 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా కాగా, అందులో ఒక్క వరి పంటనే 4.37 లక్షల ఎకరాలలో సాగు చేసే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సన్నాలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అమలు చేస్తున్న నేపథ్యంలో పూర్తి విస్తీర్ణంలో సన్నరకం వరి పంట సాగు చేస్తారని భావిస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వంచే గుర్తించబడిన సన్న రకాల ధాన్యం మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర రకాల వరి వంగడాలను జిల్లాలోని కొంతమంది రైతులు వినియోగిస్తుండడం వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సందర్భంగా పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ లో రైతులు ప్రభుత్వంచే గుర్తించబడిన 33 రకాల సన్న రకం వరి వంగడాలను వినియోగించేలా చూడాలన్నారు.సిద్ధి (డబ్ల్యుజిఎల్ 44), కాంపసాగర్ వేరైటి-1 (కేపిఎస్ 2874), సాంబ మసూరి (బిపిటి 5204), జగిత్యాల వేరైటి-3 (జిజిఎల్ 27356), జగిత్యాల వేరైటి-2 (జెజిఎల్ 28545), వరంగల్ సాంబా (డబ్ల్యుజిఎల్ 14), వరంగల్ సన్నాలు(డబ్ల్యుజిఎల్ 32100), జగిత్యాల మసూరి (జెజిఎల్ 11470), పోలాస ప్రభ (జెజిఎల్ 384), కృష్ణ (ఆర్ఎన్ఆర్ 2458), మానేరు సోనా (జెజిఎల్ 3828), తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), వరంగల్ వేరైటి-1119, కూనారం వేరైటి-2 (కేఎన్ఎమ్ 1638), వరంగల్ వేరైటి-2 (డబ్ల్యుజిఎల్ 962), రాజేంద్రనగర్ వేరైటి-4 (ఆర్ఎన్ఆర్ 21278), కూనారం వేరైటి-1 (కేఎన్ఎమ్ 733), జగిత్యాల సన్నాలు (జెజిఎల్ 1798), జగిత్యాల సాంబా (జెజిఎల్ 3844), కరీంనగర్ సాంబా (జెజిఎల్ 3855), అంజన (జెజిఎల్ 11118), నెల్లూరు మసూరి (ఎన్ఎల్ఆర్ 34449), ప్రత్యుమ్న (జెజిఎల్ 17004), సుగంధ సాంబా (ఆర్ఎన్ఆర్ 2465), శోబిని(ఆర్ఎన్ఆర్ 2354), సోమనాథ్ (డబ్ల్యుజిఎల్ 347), ఆర్ఎన్ఆర్ 31479 (పిఆర్సి), కేపిఎస్ 6251 (పిఆర్సి), జెజిఎల్ 33124 (పిఆర్సి), హెచ్ఎమ్టి సోనా, మరుటేరు సాంబా (ఎంటీయూ 1224), మరుటేరు మసూరి (ఎంటీయూ 1262), ఎంటీయూ 1271 రకాలకు చెందిన సన్న ధాన్యం వరి వంగడాలను విత్తుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఖరీఫ్ లో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరుగకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని, నకిలీ, నాణ్యాతా లోపంతో కూడిన వాటిని విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహకార సంఘాలలో ఎరువుల వాస్తవ నిల్వలు ఏ మేరకు ఉన్నాయి, రికార్డులలో పేర్కొన్న వాటికి అనుగుణంగానే నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా అన్ని సొసైటీలకు చెందిన సేల్ పాయింట్లు, ఎరువులను నిలువ చేసిన గిడ్డంగులను విధిగా సందర్శించి, ఎరువుల నిల్వల వాస్తవ వివరాలతో కూడిన నివేదికను వారం రోజుల్లోపు సమర్పించాలని కలెక్టర్ గడువు విధించారు. మరో రెండు వారాలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నందున ఎక్కడ కూడా ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కాగా, భూభారతి అమలులో భాగంగా లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కోసం ఆసక్తి, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల



ద్వారా దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఇప్పటికే ప్రైవేట్ సర్వేయర్లుగా పని చేస్తున్న వారు ప్రభుత్వం నుండి లైసెన్సులు పొందేందుకు వీలుగా సీసీఎల్ఏ కమిషనర్ కార్యాలయానికి దరఖాస్తులు చేసుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. రేషన్ (ఆహార భద్రత) కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను, రాజీవ్ యువ వికాసం పథకం కింద దాఖలైన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరీలు పొందిన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కాకముందే నిర్మాణాలు చేపట్టి వేగవంతంగా పనులు జరిగేలా క్షేత్రస్థాయిలో నిశిత పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ మొదటి, రెండవ వారంలో చేపట్టే వన మహోత్సవం కార్యక్రమానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని సూచించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలలో సరిపడా మొక్కలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ చేసే ప్రతి మొక్కను నాటి కాపాడుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో మొక్కల పెంపకం జరగాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు...

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి- సాయన్న )మే 14 ( తెలంగాణ పత్రిక )జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్‌ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పనిచేయాలని ఆదేశించారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులుఅటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్‌ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - బౌద్ధ, అంబెడ్కర్ సంఘాల డిమాండ్

తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ )జిల్లా ప్రతినిధి: నిర్మల్ జిల్లా మధోల్ నియోజకవర్గంలోని రాళ్ల బోరిగాం గ్రామ దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాల గుండాలను వెంటనే కఠినంగా శిక్షించాలని బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. సోమవారం రోజు వైశాఖ బౌద్ధ పూర్ణిమ సందర్భంగా గ్రామ దళితులందరూ కలిసి బుద్ధుని విగ్రహాన్ని, ఏర్పాటు చేసుకొని బుద్ధిపూర్ణిమ జరుపుకోగా ఇది జీర్ణించుకోలేని అగ్రవర్ణాల వారు కుల దుర అహంకారంతో దళితులపై దాడి చేయడం చట్ట రుద్ధమని , అలాంటి వారిని వెంటనే అరెస్ట్ చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా కొంతమంది ఆర్ఎస్ఎస్ ,బజరంగదళ్ గూండాలు దళితులు బౌద్ధ పౌర్ణమి జరుపుకోవడం నచ్చక దాడి చేశారని , అలాగే అక్కడి నుండి బుద్ధుడి విగ్రహాన్ని తొలగించడం సరికాదని ఇలా చేసుకుంటూ పోతే ప్రతిదాడి తప్పదని వారిచ్చేరించారు. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహం వల్ల అగ్రవర్ణాల వారికి ఏమి నష్టం జరిగిందని,విగ్రహాన్ని తొలగిస్తే అక్కడ ఇంకా ఇతర విగ్రహాలు ఉండకుండా ప్రభుత్వ అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళితులపై జరిగిన దాడిని సవాల్గా తీసుకొని పోలీస్ శాఖ వెంటనే



స్పందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా ఇన్చార్జ్ దుర్గం సందీప్, భారతీయ బౌద్ధమసభ ఉపాధ్యక్షులు వినేష్, శ్యామ్ రావు లాహు దుర్గే, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రామ్ టీం కి ప్రతాప్,నాయకులు రోషన్ ఉప్రే, సురేందర్ ఉప్రే, బల్వంత్, పోచాలు, మనోజ్, చింటూ, స్వాగత్, వివేక్, అన్నారావు, సంజు, మోను, మారుతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యకు ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభమైనవి

### - ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక.

ఏటూరునాగారం(ములుగు) మే14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో ప్రథమ సంవత్సరం కోసం అడ్మిషన్లు ప్రారంభం అయినయని, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు అందరూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం కు విచ్చేసి రిజిస్ట్రేషన్ లను ఉచితంగాచేయించుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక ఒక ప్రకటనలో కోరారు. ఏటూర్ నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థానిక ఆదివాసి పిల్లలకు ఒక వరం లాంటిదని, మా కళాశాల ప్రత్యేకతలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు,అధునాతనమైన, సాంకేతికమైన విశాలమైన సైన్సు ల్యాబులు, 250 కి పైగా కంప్యూటర్లతో కూడిన విశాలమైన కంప్యూటర్ ల్యాబ్,ఉపాధి కోర్సులతో కూడిన టీఎస్కేసి, టాస్క్ ల్యాబులు, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులతో కూడిన క్రీడా స్థలం, మహిళలకు, పురుషులకు ప్రత్యేకమైన మూత్రశాలలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ, మినరల్ వాటర్ ప్లాంట్, విశాలామైన గ్రంధాలయం, విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించే వివిధ కార్యక్రమాలు మరియు వైఫై సౌకర్యంతోకూడినఆహ్లాదకరమైన వాతావరణం వంటి మరెన్నో సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని మీ బంగారు భవితకు పునాదులు వేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.



జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, మున్ని, అభిలాష్, భాస్కర్, శేఖర్, సుమలత, భావన తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్కారు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు.



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా :- ప్రతినిధి –సాయన్న )మే 14 ( తెలంగాణ పత్రిక )జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సర్కారు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామని, వాటిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు సర్కారు భూములపై ఎటువంటి ఆక్రమణను అయినా కఠినంగా అణచివేయాలని సూచించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటికే పలు మండలాల్లో రెవెన్యూ శాఖ సర్వేలు చేపట్టి, చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఇకపై అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## జీపీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత



కోటగిరి తెలంగాణ పత్రిక మే14. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని, ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి పుప్పల లింగం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కోటగిరి ఎంపీడీఓ చందర్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా పుప్పల లింగం మాట్లాడుతూ....మే 20న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను కార్మికులు జయప్రదం చేసి, కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్, రజిని, లింగవ్వ, సాయవ్వ, లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి మే 14 (తెలంగాణపత్రిక)నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉప్పు లింగాపూర్ గ్రామంలో అర్ధరాత్రి దొంగల హల్ చల్



వెల్దుర్తి, మే 14, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మరికంటి మంజుల మంగళవారం దరిపల్లి లోని బంధువుల ఇంటికి వెళ్ళగా, అర్ధరాత్రి ఇంటి తాళాలు ధ్వంసం చేసి బీరువాలో ఉన్న 25 తులాల వెండి, 30 వేల నగదు ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న ఖాజాపూర్ దుర్గయ్య ఇంటిపై బండరాయితో దాడి చేశారు. వారు మేల్కొనడంతో దొంగలు పరారయ్యారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో గ్రామానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జమిలి ఎన్నికలతో దేశం మొత్తం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు..

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ టౌన్,మే14(తెలంగాణ పత్రిక)వన్ నేషన్ , వన్ ఎలక్షన్ ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. "ఒక దేశం , ఒక ఎన్నిక " అంశంపై బిజెపి వన్ నేషన్ వన్ ఎలక్షన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, కో కన్వీనర్ లు మాడ వెంకట్ రెడ్డి , వాసాల రమేష్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని కెమిస్ట్ భవన్లో మేధావులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై తమ అభిప్రాయాలను తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి , ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించారనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై 2017లో నీతి ఆయోగ్ తగిన కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిలీ ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ,అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటుచేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి



ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన చేసిందన్నారు. కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయ న్నారు.. అందుకే జెమిలీ ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలందరినీఏకాభిప్రాయానికి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్,సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మాట్లాడారు. ఇట్టి సమావేశానికి ముందుగా పహల్గం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు , మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్, కో కన్వీనర్ లు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) మే14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లా కలెక్టర్ఆదేశానుసారము, జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ – ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమమునునిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు దివ్యా%శీ%గులకు అందించిన వివిధ సహాయ ఉపకరణాల గురించి మంత్రి కివివరించారు. అనంతరం ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్గ్రామీణాభివృద్ధి శాఖ మరియు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ దనసరి అనసూయ (సీతక్క) జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వారి చేతుల మీదుగా వివిధ సహాయ ఉపకరణాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గోవిందరావుపేట మండలమునకు చెందిన దివ్యాంగుడు శనిగరపు నాగరాజు, వెంకటాపూర్ మండలం కు చెందిన సభావత్ లక్ష్మణ్ కు, బండారుపల్లి గ్రామముకు చెందిన గుండెపు శ్రీనివాస్ కు, ములుగు మండలమునకు చెందిన బొచ్చు శ్రీనివాస్ ,అల్లా సురేష్ మరియు పెద్ద బోయిన శ్రీనివాసులకు 9 లక్షల 60 వేల విలువగల 6 రెట్రోఫిట్టేడ్ వాహనములు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగత్వం అంటే కేవలం ఒక భాగానికి పరిమితం అని,వాదాన్ని మనస్సు దాకా రానివ్వవద్దని



అన్నారు. శారీరకంగా ఉన్న దివ్యాంగతను మనస్సులోకి రానిచ్చి ఆత్మ న్యూనతతో, భవిష్యత్ గురించి ఎలాంటి ప్రణాళికలు లేకుండా దివ్యాంగులు నిరాశా ధోరణిలో ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ ఉపకరణాలను వినియోగించుకొని తాము వెళ్ళే మార్గం లోనే కాదు, తమ జీవితలక్ష్యాలనుసాధించటంలో కూడా ముందుకు దూసుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వము కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సానుకూలతతో ఉన్నదని అన్నారు. దివ్యాంగులకు విద్యా పరమైన అంశాల్లో 4% రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొన్న జరిగినటువంటి డిస్ట్రిబ్యూషన్



క్యాంపులలో దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్, స్టిక్స్, వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి మిషన్లు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని రెట్రో ఫిట్టెడ్ వాహనములు తెప్పించి పంపిణీ చేయగలమని తెలిపినారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు అవసరమైన క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు ప్రభుత్వం నుండి రావలసిన వాహనములు మరియు పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమము నందు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ . బానోత్ రవిచందర్ స్థానిక మండల పరిషత్ అధికార. రామకృష్ణ, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే 28 వనపర్తిలో జనభేరి బహిరంగ సభ...

**- బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు**

**- ప్రజా సమస్యల పరిష్కారం హక్కుల సాధనే మా లక్ష్యం**

**- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 14 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జనభేరి పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ



అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్,దేవరకొండ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి అనిల్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయిని బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక..

మల్యాల,ముద్ర,విలేకరి:మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరుట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోరుట్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల తిరుపతి, కోశాధికారిగా కోరుట్ల మనోజ్ కుమార్, సలహాదారుడు కోరుట్ల లక్ష్మీ నర్సయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాచర్ల రాజేందర్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నిరుపయోగపరంగా మారిన ఉపాధి హామీ పథకం



## - రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్ల వల్ల శూన్య ప్రయోజనం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 14)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం అనేది నిరుపేదల పట్ల ఒక వరం అని చెప్పుకోవచ్చు కానీ కొన్నిచోట్ల మాత్రం ఉపాధి పని నిరుపయోగకరంగా మారి ప్రభుత్వ ఖజానాకు గండి పడే విధంగా మారింది. చెరువులో ఉపాధి పని కింద పూడికలు తీయడం వంటి పనులలో చెరువు లో మట్టిని తవ్వి పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. కానీ దాని వల్ల ఎవరికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. వర్షాకాలం వర్షం కురిసినప్పుడు నీరు వరదలుగా వచ్చినప్పుడు కుప్పలుగుగా పోసిన మట్టి మళ్ళీ గుంతల లోకి చేరడం వల్ల చేసిన పని వృధ అవుతుంది. అలా కాకుండా ఆ మట్టిని చెరువుకున్న కట్టకు పోసినట్లయితే కట్టగట్టిగా మారి నీరు ఎక్కువ కాలం నిలుస్తుంది.చెరువు పైన ఆధార పడి పంటలు పండించే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ విధంగా చేయడం వలన ప్రభుత్వ ఖజాన వృధా కాకుండా ఉంటుంది.నాలుగు, ఐదు సంవత్సరాల నుండి రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్ల ను మహాత్మాగాంది పథకం కింద మట్టి పోసి పొలాలకు సులువుగా వెళ్లేందుకు దారిని చేయడం జరిగింది. కానీ కొంతమంది రైతులు ఉన్న దారులను దున్నేసి రోడ్డును పాడు చేస్తున్నారు దీని వల్ల కూడా ప్రభుత్వ సొమ్ము వృధాగా పోతుంది. అలాగే ఈ పథకం కింద రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటారు. నాటిన చెట్లు పెరిగి విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ కి అంతరాయం కలుగుతుందని మళ్ళీ చెట్లను చెట్ల కొమ్మలను నరికి వేస్తున్నారు. రోడ్డు పక్కన పనికిరాని చెట్లను నాటడం వలన ప్రజలకు పశుపక్షాదులకు ప్రభుత్వానికి గాని ఎలాంటి ఫలితం ఉండదు. పండ్లను ఇచ్చే మామిడి అల్లనేరేడు, జామ, మర్రి, చెట్టు లాంటివి ఉపయోగపరమైన చెట్లను నాటడం వల్ల పశుపక్షాదులకు ఆహారంగా ఉపయోగపడతాయి అలాగే బాటసారులకు రైతులకు తినడానికి గాని సేదతిరడానికి ఉపయోగపడతాయి. ఇలా చేయడం వలన పక్షుల కు తినడానికి ఆహారం దొరుకుతుంది. పక్షి జాతి అంతరించిపోకుండా వృద్ధి చెందుతాయి, పక్షులు పంట పొలాల లోని క్రిమి కిటకాలను తినడం వల్ల పంటలకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడం తగ్గుతుంది దీని వల్ల ధాన్యం తినే కూరగాయలపై విష ప్రభావం తగ్గుతుంది అలాగే నాటిన పండ్ల చెట్ల వలన ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందని రామన్నపేట గ్రామం సింగిరెడ్డి రాజిరెడ్డి, రైతు తన అభిప్రాయాన్ని తెలిపారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి...

## - పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
## - బోయినపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 14)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్, మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ, అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈరోజు బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణ%శీ%లో 5%ం% అమలు తీరును,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్స్,పెండింగ్ ఫైల్స్ మరియు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై రౌడి షీటర్స్ పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాల్ల పై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. స్టేషన్ పరిధిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల ను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు చేపట్టాలన్నారు.ఎస్పీ,వెంట వేములవాడ రూరల్ సి. ఐ శ్రీనివాస్ , పి ఎస్.ఐ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న అర్ఐ మనోజ్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 14) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామ శివారులో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ పట్టుకున్నారు. ట్రాక్టర్ కు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పెళ్లిరోజు వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట,మే 14,( తెలంగాణ పత్రిక ) అభిమానుల సమక్షంలో కేక్ ను కట్ చేసిన పులిమామిడి దంపతులు సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో తన పెళ్లి రోజును పురస్కరించుకొని తన కుటుంబ సభ్యులతో మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మమత దంపతులు తమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పి. ఎం. ఆర్. యువసేన ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పి. ఎం. ఆర్. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇరువురు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మా దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కు పి. ఎం. ఆర్ అభిమానికి, నాయకులకు పులిమామిడి రాజు ప్రతేక అభినందనలు తెలియ జేశారు.ఇట్టి కార్యక్రమంలో తనయుడు పులిమామిడి మనోజ్, కుమార్తె మాధవి, యువసేన నాయకులు రాగం అనిల్,ఆనంద్, గుణాకర్, జిజ్జు, అఖిల్, నర్సింలు గోల్డ్ స్మిత్, బగిలి విష్ణు, షకీల్, తాలెల్మ రాము, చీలం సురేష్, బామిని రవి కుమార్, హరీష్, బంటు రవి, చాపల హనుమంతు, పిట్టల రమేష్, తిర్మల్, శ్రీనివాస్, పొట్టిపల్లి వెంకట్, సోమ శంకర్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95 బ్యాచ్ కంచిరావుపల్లి



పెబ్బేరు మండలం మే 14 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి పూర్తిచేసుకుని నేటికీ 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతులలోని పూర్వ విద్యార్థులందరు కలిసి అభ్యసించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచిరావుపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 1994-95 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరు కలుసుకుని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకొని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 1994 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేసుకోవడం జరిగింది అనంతరం పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకుని సుఖసంతోషాలను నెమరే వేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సూరారెడ్డి, సత్యనారాయణ, శేఖర్, వెంకటరామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పార్వతమ్మ, శారద, విద్యావతి, వినోద, సునీత, రాధా, మంజుల, రాణి, వెంకటస్వామి, శివారెడ్డి, వెంకటేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సుమన్, నాగశేషి, భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

## - డి.వై.ఎస్.ఓ దామోదర్ రెడ్డి




వెల్దుర్తి, మే 14, (తెలంగాణ పత్రిక)వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని %ఔూ% దామోదర్ రెడ్డి సందర్శించారు. శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. వేసవి శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాలీబాల్ కిట్ అందజేశారు. శిక్షణ శిబిరం నిర్వాహకులు మహేందర్ గౌడ్ ఆంజనేయులు సంతోష్ ను అభినందించారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే 14 (తెలంగాణ పత్రిక)దుగ్గొండి మండలం స్వామి రావు పల్లి గ్రామానికి చెందిన రాజు ప్రియాంక దంపతుల కూతురు వైష్ణవి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో రెండు గేదలు మృతి..



తెలంగాణ పత్రిక మే 14 దండేపల్లి దండేపల్లి మండలంలోని ధర్మరావుపేట్ గ్రామం లో గొట్ల సత్తయ్య గేదె పెద్ద పెట్ గ్రామ శివారులో వాగు దగ్గర కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన గేదె ఆయన మాట్లాడుతూ సుమారు 60 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు మరియు మాకులపేట శివారులో పంట పొలాల వద్ద బొలిశెట్టి దేవేందర్ కు చెందిన గేదె ట్రాన్స్ఫర్ వద్ద కరెంట్ షాక్ తో మృతి చెందిందని యజమాని తెలిపారు దీని విలువ 95,000 వరకు నష్టం జరిగిందని తెలిపారు కావున విద్యుత్ శాఖ వారు ఇలాంటివి మళ్లీ పునారవతం కాకుండా చూడాలని కోరుతున్నారు.,,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



వరంగల్ జిల్లా మే 14 (తెలంగాణ పత్రిక) ఖిలా వరంగల్ కు చెందిన పోశాల నాగమణి -శ్రీనివాస్ గౌడ్ దంపతులకు చెందిన సిద్దార్థ గౌడ్ వివాహం గీసుకొండకు చెందిన కోల శారద -వేణు గౌడ్ దంపతులకు చెందిన అశ్విని గౌడ్ తో ఓంకార్ గార్డెన్ లో బుధవారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, ముంజ వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముంజ అశోక్ గౌడ్, కారుపోతుల కృష్ణ గౌడ్, రామగోని శ్రీనివాస్ గౌడ్, ముంజ అనిల్ గౌడ్, రామగోని రాజేష్ గౌడ్,రామగోని రంజిత్ గౌడ్,రామగోని చిన్న రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డు పై రైతుల ధర్నా..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 14:ఆర్మూర్ అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు బైపాస్ రోడ్డుపై అన్నదాతలు రాస్తారోకో నిర్వహించారు. 20 రోజులుగా కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనడం లేదని రైతులు ఆరోపించారు. దీంతో వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు కలెక్టర్ ఆర్డీవో రావాలని నినాదాలు చేశారు. వాహనాలకు అడ్డంగా పడుకొని రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చేసుకుంది ఆర్డీవో రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చించారు తడిసిన ధాన్యాన్ని రైతులు స్వయంగా ఆర్డీవోను తీసుకెళ్లి ధాన్యాన్ని చూపించారు. సకాలంలో కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. రైతుల ధర్నాకు బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి బిజెపి నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

# చేపూర్ శివారులోని రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 14:రోడ్డు ప్రమాదంలో అన్నాదమ్ములు ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆర్మూర్ మండలంలోని చేపూర్ శివారులో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఘటనాస్థలంలోనే ఇద్దరు మృతి చెందగా పోలీసులు విచారణ చేపట్టారు. ఆర్మూర్ పట్టణంలోని దోభీగల్లీకి చెందిన కొందూరు నాగేంద్ర (19), కొందూరు అర్జున్ (21) హైదరాబాద్ లో ఉంటున్నారు. ఒకరు ఏసీ మెకానిక్ గా పని చేస్తుండగా, మరొకరు హోటల్ మేనేజ్ మెంట్ చదువుతున్నారు. మెట్ పల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుని ఇద్దరు కన్నుమూశారు.

# కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధం..



## - తెలంగాణ ఏర్పాటు తరువాత తొలిసారి
## - కాళేశ్వరంలోనే ఎందుకంటే..?
## దేశంలో ఈ పుష్కరాలు ఎక్కడెక్కడ రుగుతాయి..

**తెలంగాణ పత్రిక బ్యూరో:** సరస్వతి నది పుష్కరాలు ఈరోజు (గురువారం) నుండి ప్రారంభం కానున్నాయి భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం పుష్కరాల కోసం ముస్తాబ్ అయింది.

బుధవారం రాత్రి 10:35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించడంతో పుష్కర కాలం మొదలవుతుంది. ఈరోజు సూర్యోదయం నుంచి ఈనెల 26వ తేదీ వరకు 12రోజులుపాటు పుష్కరాలు కొనసాగుతాయి. ఉత్తరాదిలో ప్రయాగ వద్ద,దక్షిణ భారతదేశంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తోంది.

**తెలంగాణ ఏర్పాటు తరువాత తొలిసారి సరస్వతి పుష్కరాలు....**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరిస్తారు. ముఖ్యమంత్రి రాకకోసం హెలీప్యాడ్ తయారైంది. కాన్వాయ్ద్వారా సరస్వతీ ఘాట్ కు చేరుకునేలా ఇరువైపులా బారికేడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. పుష్కరాలను రాష్ట్ర పండుగ మాదిరిగా నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. దేశం నలుమూలల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు రూ. 35కోట్లు ఖర్చు చేస్తోంది. ఇప్పటికే పుష్కరాల మొబైల్యాప్,వెబ్ సైట్ రెడీ చేసింది. ఈ పుష్కరాలకు రోజు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గతంలో 2013లో సరస్వతి పుష్కరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జ రుగుతున్న తొలి పుష్కరాలు ఇవే కావడం గమనార్హం.

**సరస్వతి పుష్కరాలు కాళేశ్వరంలోనే ఎందుకంటే..?**

దక్షిణ భారతదేశంలో ఒక్క కాళేశ్వరంలోనే సరస్వతి పుష్కరాలు జరుగుతుండటం విశేషం. కాళేశ్వరంలో ఒకే పానవట్టం మీద శ్రీ కాళేశ్వర స్వామి (యముడు),శ్రీ ముక్తీశ్వర స్వామి (శివుడు) రెండు లింగరూపాల్లో వెలిశారు. ముక్తీశ్వరస్వామి లింగానికి రెండు నాసికారంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాల్లో అభిషేకం చేస్తున్నప్పుడు ఎంత నీరు పోసినా ఒక్క చుక్క కూడా బయటకు రాకుండా భూమిలోపలి నుంచి ప్రవహించి సరస్వతీ నది రూపంలో గోదావరి,ప్రాణహిత నదుల సంగమంలో కలుస్తోంది.

ఈ మూడు నదులు కలవడం వల్లనే కాళేశ్వరం త్రివేణి సంగమంగా విలసిల్లుతోంది. అంతర్వాహిని అయినా సరస్వతీ నదీ పుష్కరాలు 12ఏళ్లకుఒకసారి కాళేశ్వరం దగ్గర జరుగుతాయి. పుష్కర స్నానం చేసిన తరువాత శ్రీ మహా సరస్వతి దేవిని దర్శించుకుంటే పుణ్యం వస్తుందని భక్తులు నమ్ముతారు. దీంతో కాళేశ్వరంలో ప్రభుత్వం ఏకశిలతో తయారు చేసిన 17 అడుగుల సరస్వతీ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

**సరస్వతి పుష్కరాలు దేశంలో ఎక్కడెక్కడ జరుగుతాయి..**

సరస్వతీ నది ఉత్తరాఖండ్ రాష్ట్రం బద్రీనాథ్ దగ్గరలోని మన అనే గ్రామంలో పుట్టింది. పురాణాల ప్రకారం,సరస్వతి నది ఈ ప్రదేశంలో భగర్భంలోకి ప్రవహించి ఈ ప్రాంతంలో ఉద్భవించిందని నమ్ముతారు. ఈ నది అంతర్వాహినిగా పేర్కొంటారు.

అందువల్ల సరస్వతీ నదీ పుష్కరాలు మనలో జరుగుతాయి. అదేవిధంగా సరస్వతీనది,అలకనంద నదికిఉపనది. కేశవ ప్రయాగ దగ్గర అ లకనందలో కలుస్తుందం టారు. అలాగే సరస్వతీ నది అంతర్వాహినిగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రా జ్‌లో, గుజరాత్‌లోని సోమనాథలోని త్రివేణీ సంగమాల్లో, రాజస్థాన్‌లోని పుష్కర్‌లో కలుస్తుందనే విశ్వాసం ఉంది. ఆ ప్రాంతాల్లో కూడా పుష్కరాలను నిర్వహిస్తున్నారు.

# కొండగట్టులో అంజన్న జయంతి కోసం అధికారులతో రివ్యూ మీటింగ్






**మల్యాల మండలం తెలంగాణ పత్రిక మే 14:** తెలంగాణలోని జగిత్యాల జిల్లా,మల్యాల మండలలోని ముత్యంపేట గ్రామంలో ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో 22వ తేదీ గురువారం రోజున పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ ఈవో శ్రీకాంత్ రావు,సంబంధిత అధికారులతో ఆలయ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోనేరులో 6గంటలకు ఒకసారి నీటిని మార్చాలని కోనేరు వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్నానం ఆచరించే వీలు ఉన్నందున ఎప్పటికప్పుడు నీటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను,భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేశఖండనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా కళ్యాణ కట్ట వద్ద ఎక్కువ మంది నాయీబ్రాహ్మణులను ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించారు. పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా,వైద్య,ఫారెస్ట్, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జయంతి ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా బాధ్యత లు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఆలయ పరిసరాలను పరిశీలించారు స్వామి వారని దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

# రాంచరణ్ పెద్ది గ్లింప్స్.. బాక్సాఫీస్ రికార్డులు బద్దలే..!

లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు తెరకెక్కిస్తున్నారు. కాగా ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. పెద్ది గ్లింప్స్‌తో రిలీజ్‌కు ముందే రికార్డుల వేట షురూ చేశాడు రాంచరణ్. విడుదలైన 24 గంటల్లోనే పెద్ది గ్లింప్స్ 36.5 మిలియన్లకు పైగా వ్యూస్‌తో టాక్సిక్ గ్లింప్స్ వ్యూస్‌ను అధిగమించి అదిరిపోయే ఫీట్ నమోదు చేసింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో పెద్ది బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలుపెట్టినట్టు ఫిక్సయిపో తున్నారు అభిమానులు, మూవీ లవర్స్.

ఫస్ట్ షాట్ అంటూ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఒకటే పని చేయడానికి.. ఒకే లాగా బతకడానికి ఇంత పెద్ద బతుకెందుకు. ఏదేమైనా ఈ నెల మీద ఉన్నప్పుడే చేసేయాలి. పుడతామా ఏంటి మళ్లీ అని రామ్ చరణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీలో రామ్ చరణ్ గల్లీ క్రికెటర్‌గా కనిపించ బోతున్నట్టు గ్లింప్స్ తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ పాన్‌ఇండియా చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్ ఫేం దివ్యేందు శర్మ విలన్‌గా నటిస్తున్నాడు.





## పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై
# పెద్ద జయంతి ఉత్సవాలపై సమీక్ష సమావేశం
### అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల 14 మే తెలంగాణ పత్రిక:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పి అశోక్ కువర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల 20 నుండి జయంతి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో భక్తులకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఉద్యోగులతో సమన్వయం సమావేశంలో అధికారులను ఆదేశించారు.



**ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ...**

3రోజుల పాటు సంస్కృతిక కార్యక్రమాలు లైటింగ్, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్ద జయంతి సందర్భంగా భారీ ఎత్తున భక్తులుతరలివచ్చే అవకాశం ఉందని తెలిపారు. సంస్కృతికి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈకార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు,ఆర్డీవో మధుసూ దన్‌డీఎస్పీ రఘుచందర్, ఎమ్మా ర్వోమునిందర్,ఎంపీడీవో స్వాతి, సీఐనీలం రవి ఎస్ఐ నరేష్, ఎంపీఓ ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దారం ఆది రెడ్డి, మ్యాక లక్ష్మణ్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ- పాస్ పోర్ట్ వచ్చేసింది...
## అందరూ అప్ గ్రేడ్ చేసుకోవాల్సిదేనా...?

తెలంగాణ పత్రిక బ్యూరో: భారత్ పాస్ పోర్ట్ వ్యవస్థను అధునీకరణ దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. విదేశాంగ శాఖ ఇటీవల ఈ-పాస్‌పోర్ట్ సేవలను దేశంలో ప్రారంభించింది. 2024 ఏప్రిల్ 1న ప్రారంభమైన పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్( పి.ఎస్.పి)2.0 పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇది తీసుకువచ్చారు.

**ఈ-పాస్‌పోర్ట్ అంటే ఏమిటి?**

సంప్రదాయ పాస్‌పోర్ట్‌లకు భిన్నంగా,ఈ-పాస్‌పోర్ట్ కవర్‌పై బంగారు రంగు చిన్న సింబల్ ఉంటుంది. ఇందులో ఎలక్ట్రానిక్ చిప్,రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (రఫీడ్) టెక్నాలజీ ఉపయోగించారు. ఈ చిప్‌లో పాస్‌పోర్ట్ హోల్డర్ వ్యక్తిగత,బయోమెట్రిక్ డాటా సేవ్ అయి ఉంటుంది. ఫలితంగా,అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో ఇమ్మిగ్రేషన్ చెక్‌లు త్వరగా, సెక్యూర్‌గా పూర్తి చేయవచ్చు.

**ఈ-పాస్‌పోర్ట్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న నగరాలు..**

ప్రస్తుతం 13 నగరాల్లో మాత్రమే ఈ సేవ అందుబాటులో ఉంది. 2025 తొలి అర్ధభాగం పూర్తయ్యేలోపు దేశవ్యాప్తంగా అందుబాటులోకి తేవాలని కేంద్రం యోచిస్తోంది. హైదరాబాద్,నాగ్‌పూర్, భువనేశ్వర్,జమ్ము,గోవా, సిమ్లా,రాయ్‌పూర్,అమృతసర్ ,జైపూర్,చెన్నై, సూరత్,రాంచీ, ఢిల్లీ లాంటి నగరాలలో ఈ సేవ అందుబాటులో ఉంది.




**అప్‌గ్రేడ్ అవసరమా..?**

ఇప్పటికే పాస్‌పోర్ట్ ఉన్నవారికి అప్‌గ్రేడ్ చేసుకోవడం ఆప్షనల్. ప్రస్తుత పాస్‌పోర్ట్‌లు ఎక్స్‌పైరీ డేట్ వరకు చెల్లుబాటు అవుతాయి.


**ఈ-పాస్‌పోర్ట్ వల్ల లాభాలు..**

ఈ పాస్ పోర్ట్ వల్ల భద్రత మరింత మెరుగవుతుంది.

నకిలీ పాస్‌పోర్ట్, వ్యక్తిగత డేటా చోరీ నుండి రక్షణ,అంతర్జాతీయ ప్రయాణాలు వేగవంతం, ఇమ్మిగ్రేషన్ చెక్‌లు తక్కువ సమయంలో పూర్తవుతాయి. డేటా ఎన్‌క్రిప్షన్(పికేఎల్ ద్వారా)సున్నితమైన సమాచారాన్ని అత్యంత సురక్షితంగా కాపాడుతుంది.

# ఇండస్ట్రీలోకి రావడానికి తెలుగు అమ్మాయిలు భయపడుతున్నారు: వైష్ణవి

షార్ట్ ఫిల్మ్ లతో కెరీర్ మొదలు పెట్టి, వెబ్ సిరీస్ లతో పాప్యులర్ అయిన అచ్చ తెలుగు అమ్మాయి వైష్ణవి చైతన్య... తొలి సినిమా 'బేబి'తో స్టార్ అయిపోయింది. బొమ్మ రిల్లు భాస్కర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబం ధించిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో వైష్ణవి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావు అనే ప్రచారం ఎందుకు జరిగిందో కానీ... ఆ ప్రచారం వల్లే చాలా మంది అమ్మాయిలు ఇండస్ట్రీకి రావాలనే ఆలోచన చేయడం లేదని వైష్ణవి చెప్పింది. ఇండస్ట్రీలోకి రావాలనే ప్రయత్నమే చేయకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఓపికతో ప్రయత్నిస్తే అవకాశాలు వస్తాయని... దానికి తానే ఉదాహరణ అని చెప్పింది. అవకాశాలు రావు అని భయపడి ఆగిపోయే బదులు గట్టిగా ప్రయత్నిస్తే అవకాశాలు మీ తలుపు తడతాయని... ఇండస్ట్రీలోకి రావాలనుకునేవారికి ఇదే తానిచ్చే సలహా అని చెప్పారు.



# అషూకి బ్రెయిన్ ట్యూమర్...!



జూనియర్ సమంతగా పేరు తెచ్చుకున్న అషూ రెడ్డి బిగ్ బాస్ షోతో మంచి పాపులారిటీ తెచ్చుకుంది. మొదట్లో టిక్ టాక్ వీడియోలు, రీల్స్ చేసుకుంటూ వచ్చిన ఈ అమ్మడు ఛల్ మోహన్ రంగా సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇందులో అషూ నటనకి ఇంప్రెస్ అయిన బిగ్ బాస్ నిర్వాహకులు ఆమెకి షోలో పాల్గొనే ఛాన్స్ ఇచ్చారు. బిగ్ బాస్ తర్వాత అషూ రేంజ్ పెరిగిపోయింది. అషురెడ్డి రెండు సార్లు బిగ్‌బాస్‌లో అడుగుపెట్టింది. కానీ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. చూడ్డానికి అచ్చం సమంత లాగే ఉండే ఆమెకు జూనియర్ సామ్ అనే బిరుదు రాగా, అది తనకు ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. తనని అషురెడ్డిగానే ప్రేక్షకులు గుర్తించాలని కోరకుంటున్నట్లు తెలిపింది. అయితేఎంతో చలాకీగా సరదాగా ఉండే అషురెడ్డికి బ్రెయిన్ ట్యూమర్ వచ్చిందట. హెయిర్ తీసేసి సర్జరీ కూడా చేసినట్టు తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 2024లో కామాఖ్య టెంపుల్‌కి వెళ్లినప్పుడు తనకి విపరీతమైన తలనొప్పి వచ్చిందట. ఐదు రోజుల పాటు డోలో వేసుకున్నా కూడా నొప్పి తగ్గలేదు. తల అంతా బరువుగా ఉండేది. తల కూడా లేపలేని పరిస్థితి వస్తే.. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి టెస్టులుచేయించుకన్నాను. అప్పుడు బ్రెయిన్ లో టమాటా సైజ్ అంతా ట్యూమర్ ఉందట. అది చూసి డాక్టర్స్ షాక్ అయ్యారు. ఎలాంటి లక్షణాలు లేకుండా ట్యూమర్ ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది. అయితే అపోలో ఆసుపత్రిలో ఆపరేషన్‌కి రెడీ చేశారు. డబ్బులు ముందు ఏమి అడగకుండానే సర్జరీ చేశారు. ఆసుపత్రిలో 10 రోజులు ఉన్నాను. సర్జరీ టైమ్‌లో సగం జట్టు తీసారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## ,25 సంవత్సరంలో జిల్లాలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 2024-25 సంవత్సరంలో కామారెడ్డి జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా ప్రతి మహిళా ను కోటీశ్వరురాలు చేయాలని ఉద్దేశ్యంతో (11668) సంఘాలకు గాను 802 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి ద్వారా ఋణాలను అందించినందుకు గాను కామారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లింకేజి అదనపు డిఆర్ఓ డిఆర్డిఓ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్ఞాపిక తో పాటు ప్రశంసా పత్రాన్ని బుధవారం తన ఛాంబర్ లో అందజేయడం జరిగింది. దీనికి కృషి చేసిన ప్రతి ఒక్క సిబ్బందికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా వచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.

## మెట్టుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



మెట్టుపల్లి, మే, 14, ( తెలంగాణ పత్రిక )మెట్ పల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైనటువంటి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగ%శీ% విజయ్, సాజిద్ ఎన్నికైన్నారు వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు కుతుబ్, బంటు పేట నాయకులు బొల్లుమల్ల నవీన్, సుమన్, మగిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో సుస్థిర ఆదాయం

### -వ్యవసాయ శాస్త్రవేత్తలు



నంగునూరు, మే 14 (తెలంగాణ పత్రిక):పంట మార్పిడి విధానంతో సుస్థిర ఆదాయాన్ని పొందేందుకు చొరవ చూపాలని తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సరిత, శ్వేత రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తోర్నాల వ్యవసాయ పరిశోధన క్షేత్రానికి చెందిన శాస్త్రవేత్తలు సరిత, శ్వేత ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల తరచుగా పంటలకు వచ్చే తెగుళ్లను నివారించవచ్చు అన్నారు. పంట మార్పిడి చేయడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల పంట నష్టం తగ్గి రైతులకు సుస్థిర ఆదాయం లభిస్తుందని తెలిపారు. యూరియా అధికంగా వాడటం వల్ల, మొక్కలు పచ్చగా, మృదువుగా మారి, చీడపీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి, ఇది నేలలోని సారవంతమైన పొరను తగ్గిస్తుందని తెలిపారు. ఫలితంగా దిగుబడిని తగ్గి, భూసారం దెబ్బతింటుందని చెప్పారు. చీడపీడల నివారణ కోసం ఎక్కువ పురుగుల మందులు ఉపయోగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు ఆర్థిక భారం పెరుగుతుందని అన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడటం వల్ల నేలలు ఆమ్ల, విష పూరితంగా మారి దిగుబడి పూర్తిగా తగ్గే ప్రమాదం ఉందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని యూరియాను మోతాదుకు మించి వాడ వద్దని సూచించారు. ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా పంటలో రసాయన ఎరువులను తగిన మోతాదులో వాడవచ్చునని తెలిపారు. రైతులు తాము కొనుక్కునే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల రశీదులను భద్రపరచుకోవాలని చెప్పారు. వాటిలో లోపాల వల్ల పంట దిగుబడి తగ్గితే నష్టపరిహారాన్ని పొందవచ్చునని తెలిపారు. లేబిల్ ఉన్న విత్తన సంచులను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. పంటలకు సాగునీటిని అవసరం మేరకు మాత్రమే అందించాలని చెప్పారు. తగిన నీటిని అందించిన వెంటనే పంపుసెట్లు ఆఫ్ చేయాలని చెప్పారు. దీనివల్ల భూగర్భ జలమట్టం స్థిరంగా ఉంటుందన్నారు. ఫలితంగా భవిష్యత్తు అవసరాలు తీరుతాయని చెప్పారు. చెట్లను విరివిగా పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. చెట్లను పెంచడం వల్ల వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు భూమి కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. దీనివల్ల భూసారం దెబ్బ తినకుండా ఉంటుందని చెప్పారు. వరి కొయ్యలు కాల్చ వద్దని, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లి ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. పంటకు వేప నూనె పిచికారి చేయడం వల్ల పురుగు గుడ్డు దశలోనే చనిపోయి నశించి పోతుందని రైతులకు వివరించారు.

రైతులు పామాయిల్ తోటలను పెంచుకోవాలని ఆయిల్ ఫెడ్ సిద్దిపేట జిల్లా అధికారి భాస్కర్ రెడ్డి సూచించారు. ఆయిల్ ఆయిల్ ఫామ్ తోటలు పెంచుకునే రైతులకు నిబంధనల మేరకు 80 శాతం నుంచి శత శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు సంవత్సరాల వరకు ఆయిల్ ఫామ్ మొక్కల సంరక్షణకు అవసరమైన నిధులు ఎరువులు అందిస్తుందని తెలిపారు. నాటిన నాటి నుండి నాలుగు సంవత్సరాల తర్వాత దిగుబడి వస్తుందన్నారు. మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం కోసం అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న పత్తి, బొబ్బర్లు, పెసర్లు, కందులు, ఉలువలు, పొద్దుతిరుగుడు, అరటి, బొప్పాయి, వేరుశనగ లాంటి పంటలు పండించవచ్చని తెలిపారు. ఐదు సంవత్సరాల తర్వాత కూడా కోకో, పొట్టి మిరియాలు తదితర పంటలను అవకాశం ఉందన్నారు. దిగుబడి మొదలైన నాటినుండి 30 సంవత్సరాల వరకు నిరంతరాయంగా ఆదాయాన్ని రైతులు పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుత ధరల ప్రకారం ఒక ఎకరానికి నికరంగా ఖర్చులన్నీ పోనూ రూ.ఒక లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలకు కోతులు, అడవి పందుల బెడద ఉండదని తెలిపారు. ఇతర పంటలతో పోలిస్తే తెగుళ్లు, చీడపీడలు ఆయిల్ పామ్‌లో చాలా తక్కువగా ఉంటాయన్నారు. తుఫాన్, వడగండ్ల వానలు ప్రకృతి వైపరిత్యాలను సమర్థంగా తట్టుకుంటుంది అని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు ఖర్చు, కూలీల అవసరం చాలా తక్కువ ఉంటుందన్నారు. ఒక రైతు సుమారు 10 ఎకరాల ఆయిల్ పామ్ తోటను పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇతర పంటల మాదిరి ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారబట్టడం, తేమశాతం నిలవడం లాంటి సమస్యలు ఆయిల్ పామ్‌లో ఉండవని వివరించారు. దళారీ వ్యవస్థ అసలే ఉండదని పేర్కొన్నారు. సకాలంలో రాయితీ విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందజేయాలని, గత సీజన్ లో మొక్కజొన్న విత్తనాలు ఆలస్యంగా అందించడంతో రాయితీపై పొందలేక పోయామని ఈ సందర్భంగా రైతులు వాపోయారు. వానాకాలం సీజన్ దగ్గరకు వస్తున్నా ఇప్పటివరకు వరకు జీలుగ, జనుము లాంటి పచ్చి రొట్ట ఎరువులు అందుబాటులో లేవని ప్రశ్నించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండడం లేదని చెప్పారు. రైతులకు పంటల సాగు పై అవగాహన కల్పించడం లేదని ఏడీఏ పద్మ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి క్లస్టర్ లో ఏ ఈ ఓ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఏడీఏ పద్మ తెలిపారు. ప్రతి క్లస్టర్ లో ఏఈవోలు అందుబాటులో ఉంటారని ఎదురైనా ఏఈవోలను సంప్రదించి పరిష్కారం పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏఈవోలు ధాన్యం ఎంపిక చేసినప్పటికీ, మిల్లర్లు తీసుకోవడం లేదని రైతులు తెలిపారు. మిల్లుల వివరాలు సేకరించి రైతుకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఏడీఏఓ పద్మ ఏఈవోలను ఆదేశించారు. ఎరువులు, పురుగుల మందులను ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఏడీఏ పద్మ మాట్లాడుతూ కంపెనీలను బట్టి ధరలు ఉంటాయని, ఎంఆర్పీకి మించి అధిక ధరలకు అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ విత్తనాలు వేస్తే అధిక దిగుబడి వస్తుందని, పండించిన పంటను తామే కొనుగోలు చేస్తామని నమ్మించి చివరకు రైతులను ప్రైవేటు విత్తన కంపెనీలు నట్టేట ముంచుతున్నాయని అలాంటి వాటిపై నిఘా ఉంచాలని రైతులు కోరారు. ప్రైవేటు విత్తన కంపెనీ వాళ్ళు వచ్చినప్పుడు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఏడీఏ పద్మ రైతులకు సూచించారు. ప్రతి మంగళవారం పాలమాకుల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ఉంటుందని, రైతులు వినియోగించుకోవాలని ఏడిఏ పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.గీత, నంగునూరు రైతు ఉత్పత్తి దారుల సంస్థ సీఈవో రంగు అశోక్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, సాయి వర్మ, ప్రేమ్ సాగర్, పవన్, చైతన్య, ప్రవళిక, కవిత, రమ్యశ్రీ పలువురు రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

### కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 14: వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఈమధ్య కాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. సెల్ ఫోన్లో వస్తున్న వివిధ రకాల మెసేజ్ లను గుడ్డిగా నమ్మి తెరవకూడదని సూచించారు. జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ఆలం రూరల్, రూరల్ ఏసిపి శుభం శుక్లా నగ్రాలా ఆదేశాల మేరకు బుధవారం నాడు కొత్తపల్లి మండలం రేకుర్తి లో గల లయోలా కాలేజీ ఆవరణలో దేశ సైన్యం, వివిధ రక్షణ విభాగాల్లో ఉద్యోగాల ఎంపిక కోసం శిక్షణ పొందుతున్న యువకులతో కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల విని యోగం - దుష్పరిణామాలు అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ కష్టార్జితంతో సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులను తస్కరించేందుకు సైబర్ నేరగాళ్లు పలు రకాల ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అనునిత్యం అప్రమత్తత అవగాహన కలిగి ఉండటాన్ని ఆయుధాంగా మలుచుకోవాలని చెప్పారు. తమ కుటుంబ సభ్యులు లేదా బంధువులు డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, చట్టపరంగా డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని స్పష్టం చేశారు. వివిధ వర్గాల ప్రజలను మానసికంగా ఒత్తిడి కి గురిచేసి డబ్బులను కాజేసేందుకు సైబర్ నేరగాళ్ళు పాల్పడుతున్న చర్యలని గుర్తించాలని చెప్పారు. సెల్ ఫోన్, ఏ టి యం, క్రెడిట్ కార్డులకు సాధారణ పాస్ వర్డ్ లను వినియోగించకూడదని, తమకు మాత్రమే పరిమితం కాబడిన పాస్ వర్డ్ లను ఎంపిక చేసుకున్నట్లయితే ఎలాంటి మోసాలకు గురవ్వకుండా ఉ ంటారని తెలిపారు. బ్యాంకు ఖాతాల నుండి సైబర్ నేరగాళ్లు డబ్బులను తస్కరించినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని

పన్నాగం పన్నుతున్నారని తెలిపారు. యువత మదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వివిధ రకాల మత్తులకు బానిసలై యువత చేజేతుల భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది యువత చెడు సహవాసాలతో తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటై తర్వాత బానిసలుగా మారి జీవితాలను చేజేతుల నాశనం చేసుకుంటున్నారన్నారు. చక్కటి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకొని జీవితాలను ఆశయాలకు అనుగుణంగా తీర్చి దిద్దుకోవాల్సిన సమయంలో చెడు సహవాసాలతో గాడి తప్పడం విచారకరమని పేర్కొన్నారు. తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సేవిస్తుండడం వల్ల ఒళ్ళు గుల్లగా మారి జీవచ్ఛవాలుగా మారడం, ఉ న్మాదులుగా తయారవుతుండడం ఆందోళన కలిగిస్తున్నారని తెలిపారు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత విద్యాభ్యాసాలతో భావి భారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చెడు సహవాసాలకు దూరంగా ఉండటం వల్లనే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చనే విషయాన్ని యువత గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ ఎస్ సాంబమూర్తి, శిక్షణ విభాగం ఇన్చార్జి సతీష్ రెడ్డి లతో పాటుగా శిక్షణ పొందుతున్న 200 మంది యువకులు పాల్గొన్నారు

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

### - కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి- కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి- కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ విధానాలను రద్దు చేయాలి- కనీస వేతనాలను అమలు చేయాలి- యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి




చేర్యాల ప్రతినిధి,మే 14 (తెలంగాణ పత్రిక) : కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల మతోన్మాద ప్రైవేటీకరణ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వ విధానాలపై కార్మికులందరూ పార్టీలకతీతంగా ఏకమై మే 20 వ తేదీ మంగళవారం రోజున జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపు నివ్వడం జరిగింది. బుధవారం రోజున చేర్యాల స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన వాల్పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను హరించి వేస్తూ పని గంటల ను 8 నుండి 12 గంటలకు పెంచుతూ కనీస వేతనాల ను అమలు చేయకుండా వ్యవహరిస్తున్నదని, స్వతంత్రానికి ముందు వీరోచిత జరిగిన కార్మిక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 చట్టాలను పూర్తిగా మార్చివేసి నాలుగు కోడ్లుగా మార్చివేసి కార్మికుల కు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా ధర్నాలను చేయకుండా, కార్మికులు ఐక్యం కాకుండా చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర పన్నుతుందని మరియు రైతులకు గిట్టుబాటు ధర అమలు చేయకుండా విత్తనాల ఎరువుల పురుగుమందులపై సబ్సిడీలను ఎత్తివేసి కార్మికులను వ్యవసాయ కూలీలను, రైతులను అనేక రంగాల్లో పనిచేసిన పని చేస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ప్రైవేటీకరణ గ్లోబలైజేషన్ విధానాలను ముందుకు తెచ్చి కార్మికులను ఆకలి చావులకు ఎలాంటి భద్రత లేకుండా ఆకలి చావులకు గురయ్యే లా చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నకార్పోరేట్ ప్రైవేటీకరణ ప్రభావం వల్ల కార్మికుల ,రైతుల, వృత్తిదారుల కుటుంబాలు అప్పుల పాలై అనారోగ్యాల పాలై ఇబ్బందులను ఎదుర్కొంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారని, ఉపాధి హామీ కూలీలకు సకాలంలో చేసిన పనులకు వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్లో నిధులను తగ్గిస్తున్నారనీ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు, కుటుంబానికి 200 పని దినాలను అమలు చేయాలని, ఈ డిమాండ్ల కార్మికుల హక్కుల సాధన కోసం అనేక సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేటు యజమాన్యాలకు ప్రతి ఏటా కోట్ల రూపాయలు రాయితీలుస్తూ దేశంలో ప్రజా సంపదను లాభాలలో నడుస్తున్న కంపెనీలను సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఈ విధానానికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ ఈ సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సమ్మెను జయప్రదం చేయడానికి తోడ్పాటును అందించాలని ఈ నెల 20న జరిగే ఈ సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండ కింది అరుణ్ కుమార్, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, బోయిని మల్లేశం, గొర్రె శ్రీనివాస్, ఇప్పకాయల శోభ, ఎండి ఎజాస్, దండ మైన భాస్కర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా భైరాన్ చెరువు గుట్టలు ధ్వంసం..!

# పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు

### - ప్రకృతికి విఘాతం కల్పిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి - పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి






హుస్నాబాద్ ప్రతినిధి మే 14 తెలంగాణ పత్రిక:హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్, నాగారం పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భైరాన్ చెరువు గుట్టలను అక్రమంగా కొందరు మట్టి మాఫియాదారులు ధ్వంసం చేస్తున్నారని బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ మండలంలో మహమ్మదాపూర్, నాగారం ఉ మ్మాపూర్ పరిధిలో వందల ఎకరాలలో ప్రకృతి రమణీయంగా ఎంతో అందంగా పచ్చదనంతో హుస్నాబాద్ ను అనుకోని గుట్టలు అహ్లాదపరుస్తు న్నాయని, ఎన్నో పశుపక్షాదులకు నిలయంగా ఆ కొండలు గుట్టలు ఉ న్నాయని, కానీ పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ప్రకారం అను మతులు ఇవేమీ తీసుకోకుండానే మట్టిని టిప్పర్ల ద్వారా మట్టి మాఫియా తరలించుకుపోవడం జరుగుతుందని అరోపించారు. మట్టికి సంబంధించి మైనింగ్ అధికారులు సూచించిన విధంగా సీనరేజ్ బిల్లులు కట్టాలని , కానీ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి నష్టం జరుగుతున్న మైనింగ్ అధికారులు కన్నుఎత్తి చూడటం లేదని ఇదంతా జరుగుతున్న రెవెన్యూ అధికారులు కుడాచూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ,గుట్టల పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమాలపై రెవెన్యూ, మైనింగ్ అధికారులు మట్టి తవ్వకాలపై అంచనా వేసి సదరు మట్టి తీసే కుబేట వాహనాలను, టిప్పర్లను చట్ట ప్రకారం సీజ్ చేసి హుస్నాబాద్ పరిసర గ్రామాల ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉందని లేని పక్షంలో బీఎస్పీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎనగందుల శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.

## సెలంగై నాదం కార్యక్రమంలో ఆదివాసి నృత్యాలతో అదుర్స్:ఆదిలాబాద్ జిల్లా కళాకారులు....

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 14 :- తమిళనాడు రాష్ట్రం తంజావూరులో సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు నిర్వహించిన సెలంగై నాదం కార్యక్రమంలో ఆదివాసి నృత్యాలతో అదుర్స్ అనిపించినా ఆదిలాబాద్ జిల్లా కళాకారులు.... ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... ప్రతి ఏటా సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు నిర్వహిస్తున్న సెలంగై నాదం అంటే గజ్జల సవ్వడి సంగీతనాదం,చేతివృత్తుల జాతరగా ఈ కార్యక్రమాన్ని గత 1998 నుండి మొదలుకుని 2025 నాటికి 27వ వార్షికోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహించారు సెలంగై నాదం కార్యక్రమంలో దేశానికి సంబంధించిన ప్రతి రాష్ట్రం నుండి అనేక కళారూపాలతో నృత్యాలు చేయగా ఈ ఏటా సరికొత్తగా తెలంగాణ రాష్ట్రం నుండి గుస్సాడీ కొమ్ముకోయ నృత్యాలను చేయడానికి మా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి పిలుపుమేరకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని అందరినీ మా నృత్యాలతో మైమరిపించి మంచి గుర్తింపు సంపాదించి పెద్దల చేతుల మీదగా పురస్కారాలను అందుకోవడం మా ఆదివాసి సంస్కృతి ఇది అని చాటి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాకు అవకాశం కల్పించిన సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ కేకే గోపాలకృష్ణ కి అలాగే ప్రోగ్రాం ఇన్చార్జ్ ఏ ఓ శ్రీనివాసన్, ఉమాశంకర్ రాజా యాజమాన్యానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు..... కార్యదర్శి కాత్లే ఆనంద్ మాట్లాడుతూ.... మేము వేసిన ఒక్కొక్క అడుగుకి స్టేజ్ దద్దరిల్లిందని తమిళనాడు మొత్తం ఉ ర్రూతలూగించామని మా నృత్యాలతో పెద్దల మనసులుపొంది తెలంగాణకి గొప్ప కీర్తిని మా నృత్యాలతో సంపాదిస్తామని అన్నారు.... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్, రాము చిట్టిబాబు, సమ్మక్క రాజేంద్రప్రసాద్, లింగు జలంధర్,దేవురావు,పవన్,సందీప్,పవన్,లక్ష్మణ్, చరణ్,ఉదయ్,అక్షయ్, భీమ్రావు, తదితరులు పాల్గొన్నారు...



# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు..

## - సుమారు 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, స్పెండర్ బైక్ స్వాదీనం, పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

## - వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డియస్పీ సత్త్యయ్య గౌడ్





సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) మే 14) ఈ సందర్భంగా సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు డియస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పగలు, రాత్రి దొంగతనాలు నివారించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం సంగారెడ్డి డియస్పీ ఆద్వారంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ రోజు తేదీ: 14.05.2025 నాడు ఉదయం అందజ 6 గంటల సమయంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటొ నెంబర్ %ూ్రా 23 రాూ% 0092 గల దానిలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెల్లుతుండగా ఆటొను ఆపే క్రమంలో నలుగురు వ్యక్తులు ఆటొ దిగి పారిపోతుంటే వారిని పోలీసు వారు వెంబడించి పట్టుకొని పట్టుకోవడం జరిగింది.

నిందితుల వివరాలు:

1) మార్ల యాదగిరి తండ్రి అడివయ్య, వ: 44 స,,లు, కులము: వడ్డెర, వృతి: మేస్త్రి, %ు చీశీ%. 4-2-130, రాజంపేట్, సంగారెడ్డి టౌన్ మరియు జిల్లా, 2) మైనర్ బాలుడు వయసు:17 -18 3) మార్ల అనిత భర్త యాదగిరి, వ,, 42 స%శీ%,,లు, కుల%శీ%: వడ్డెర, వృతి: కూలి, %ు చీశీ%. 4-2-130, రాజంపేట్, సంగారెడ్డి పట్టణం మరియు జిల్లా 4) తలారి లక్ష్మి భర్త భూమయ్య, వ,, 34 స%శీ%,,లు, కుల%శీ%: తెనుగు, వృతి: కూలి, %ు చీశీ%. 5-87, ముస్లాపూర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా వివరాలలోనికి వెళ్ళితే : ఒకే కుటుంబానికి చెందిన నిందితులు జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని పగలు రెక్కి నిర్వహించి, తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని, రాత్రి దొంగతనాలకు పాల్పడుతూ నలుగురు నిందితులు కలిసి జిల్లాలో హత్నూర, సంగారెడ్డి టౌన్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో ఈ సంవత్సరం 6 దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్ పేట్ సైబరాబాద్ నర్సాపూర్ లలో నిందితుడు మార్ల యాదగిరి 35 దొంగతనాలు, మార్ల యాదగిరి మరియు మైనర్ నేరస్తుడు కలిసి 12 దొంగతనాలు మొత్తం 53 దొంగతనాలు చేసినట్లు నేరాన్ని అంగీకరించారు. పై నిందితుల వద్ద నుండి 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, ఒక స్ప్లెండర్ బైక్ నెంబర్ %ు+% 15 4822 స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. ఈ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సంగారెడ్డి రూరల్ సి.ఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ రవీందర్ క్రైమ్ సిబ్బంది షాకిర్ నాగరాజు, రాజు, నర్సింలు లను డియస్పీ అభినందించారు.

# పారదర్శకంగా యువ వికాసం అర్హుల జాబితా ఎంపిక

## రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి మే 14 ( తెలంగాణ పత్రిక) :రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారంహౌ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రిందస్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్లు ఏమైనా పొందు ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోనీ వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా

# 150 మొబైల్ ఫోన్లు రికవరీ

## బాధితులకు అందజేసిన అధికారులను సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 14 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది భాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేయడం జరిగిందని తెలియజేసారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్,ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము,ఎస్సై సురేష్, ఐటి సెల్ సభ్యులు నవీన్,నరేష్,మహేష్,నరేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల తో పనులు త్వరగా పూర్తి చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి ,మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లాలో వివిధ పనులకు పలు నిధుల నుండి మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు ఇంజనీరింగ్, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అభివృద్ధి నిధులు, కృషియల్ బ్యాలెన్సింగ్ నిధులు, జిల్లా ఖనిజ నిధులు, జిల్లా ఖనిజ నిధుల వడ్డీ నిధుల ద్వారా మంజూరు కాబడిన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. అట్టి మంజూరు చేయబడిన పనుల నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయనందున అసహనం వ్యక్తం చేసారు. ఇంజనీరింగ్, శాఖలకు మంజూరు చేసిన నిధులతో ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అట్టి నిధుల ద్వారా మంజూరి కాబడి క్షేత్ర స్థాయిలో అవసరం లేని పనులు ఏవైనా ఉన్నచో తగు సరియైన కారణాలతో పనుల రద్దుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి రాజారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి మే 14 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వరం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల శేషగిరి రావు

# విగ్రహాన్ని సందర్శించిన నామా



తెలంగాణ పత్రిక ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, గంగాదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు రాయల వెంకట శేషగిరి రావు గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం విధితమే ఆరోజు ఖమ్మం మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు డిల్లీ పర్యటనలో ఉన్నారు బుధవారం నామా మిట్టపల్లి గ్రామంలో రాయల వెంకట శేషగిరి రావు గారి విగ్రహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు. అదేవిధంగా డీసీసీబీ, మరియు డీసీఎంఎస్ ద్వార జిల్లాలో రైతులకు చేసిన సేవలు, ఖమ్మం జిల్లాలో రాయల వెంకట శేషగిరి రావు గారి అభివృద్ధి మార్క్ ఎప్పటికి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాయల వెంకట శేషగిరి రావు కుమారులు రఘునందన్, రేవంత్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, జోనల్ ఛైర్మెన్,వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ పార్టీ జోనల్ ఛైర్మెన్ లు కేతినేని చలపతి రావు, బద్దం కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ ముువ్వా మురళీ, దీవేల వెంకటేశ్వరావు , బాణాల వెంకటేశ్వరావు, మోరంపూడి ప్రసాద్, మరియు గంగాదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

## - సమయపాలనా పాటిస్తూ క్రమ-శిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి-జిల్లా పోలీసు సిబ్బందితో అవగాహనా కార్యక్రమం



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 14 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, విధులు గర్వంగా మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు.

ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్సై లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాడుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు. అసాంఘిక , చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత మద్దిల భాగయ్య కు సన్మానం

కామారెడ్డి ,మే 14 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) దళిత రత్న అవార్డు గ్రహీత మద్దెల భాగయ్య ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ ,అండ్,బి,గెస్ట్ హౌస్లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత మద్దెల భాగయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆకుల బాబు,అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొతోల్ల గంగారం, మాట్లాడుతూ అంబేద్కర్ సంఘంలో క్రియాశీలగా పనిచేస్తూ సదాశివనగర్ మండలంలో అంబేద్కర్, పూలే భావజాలం ప్రచారం చేస్తూ, ఈమధ్య కాలంలోనే సదాశినగర్లో మహనీయుల యొక్క విగ్రహాలను ప్రతిష్టాపనకు ఎంతో కృషి చేసినటువంటి మద్దెల బాలయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని, అవార్డుతో పాటుగా పారితోషకం కూడా ఇవ్వాలని, మద్దెల బాగయ్య ఇంకా అనేక అవార్డులు పొందాలని అంబేద్కర్ సంఘం తరపున భాగయ్యను అభినందిస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు, సాంబశివరావు, ఎస్సీ ఎస్టీ టీచర్స్ యూనియన్ నాయకులు యాదయ్య గౌతమ్, గ్యార బాబయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు .



## కీతవారిగూడెం గ్రామంలో మురళి నాయక్ కి ఘన నివాళులు



గరిడేపల్లి: మే14 (తెలంగాణ పత్రిక)భారత దేశ సరిహద్దు ప్రాంతాలలో నివాసముంటున్న అమాయక ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిని అడ్డుకొని, తన తోటి భారతీయుల రక్షణ కొరకు, భారత మాత సేవలో తన ప్రాణాలను ధారపోసి అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ జోహార్లు.. ప్రజలందరి తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, దేశ రక్షణ కోసం అమరవీర జవాన్ మురళీ నాయక్ చూపిన పోరాటానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండల కీతవారిగూడెం గ్రామ యువకులు మాట్లాడుతు దేశ ప్రజల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మురళి నాయక్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేనగాని పురుషోత్తం, నర్సింగ్ వినయ్ కుమార్, పొలంపల్లి వేణు, గుండు రమేష్, అమరగని సతీష్, గుండు సతీష్, భూతం నాగరాజు, నర్సింగ్ గౌతమ్, అశోక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరామర్శలు



పెనుబల్లి, మే 14 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, ఉప్పలచలక గ్రామానికి చెందిన చెక్కిలాల కనకయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రాగా వారి నివాసంలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పంకు వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్య పాలుకాగా వారి నివాసంలో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర కల్లూరు మండలం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



దుబ్బాక ప్రతినిధి, మే14(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ దుబ్బాకలో సిఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి, మిరుదొడ్డి మండలాలకు చెందిన 68 మంది లబ్ధిదారులకు రూపాయలు 24,07,382/- విలువైన చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, గడిల జనార్ధన్ రెడ్డి, పాతూరి వెంకటస్వామి గౌడ్, మందశ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పద్మారెడ్డి, ధర్మపురి, షాదుల్ పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నిర్మల్ జిల్లా :- (ప్రతినిధి- సాయన్న ) మే 14 తెలంగాణ పత్రిక : జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా వాడకాన్ని తగ్గించండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. వి. భాస్కర్



కొడిమ్యాల మే 14. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలో గల రైతువేదిక నందు నిర్వహించడం జరిగింది.రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులనుసమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, జగిత్యాల వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి,అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి,సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి శ్ భాస్కర్. మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి. జ్యోతి, మండల ఉద్యాన శాఖ అధికారిని శ్రీమతి. స్వాతి, మండల పశు వైద్య అధికారి శ్రీ. రాకేష్, తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అధికారి శ్రీకాంత్ మరియు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, శ్రీలత, రాజేష్ మరియు రావేప్ విద్యార్థినులు మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు

# నిరుపేద వర్గాలకే ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తాం


### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పేద వర్గాల కుటుం బాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో జూకంటి అనిత కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ నిర్వహించి, మార్కవట్ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల వారికి ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు ఆడ పిల్లలతో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నానని, ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి సహకారంతో ఇంటి నిర్మాణం చేసుకుంటానని తెలిపారు. లబ్ధిదారురాలికి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కోమటి పల్లీ గ్రామంలో పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన వరి ధాన్యం తూకం వేసి సంచుల్లో నిం పడం జరిగిందని, లారీల ద్వారా ఆయా రైస్ మిల్లులకు తరలించాలి ఉ ందని కేంద్రం నిర్వాహకులు తెలిపారు. అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఉన్నారు. అనంతరం పోతాయిపల్లి లోని సర్వే నెంబర్ 899 గల భూమిని కలెక్టర్ పరిశీలించారు. అలాగే పోతాయిపల్లి, లింగంపేట్ లలో భూ భారతి కి సంబంధించిన డెస్క్ వర్క్ లను కలెక్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి సేకరించాం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ధాన్యం సేకరణలో కామారెడ్డి జిల్లా రాష్ట్రం లో తృతీయ స్థానం లో ఉంది అని 90 % కొను గోలు పూర్తి 735 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు గతేడాది తో పోలిస్తే జోరుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు. అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు కామారెడ్డి జిల్లాలో 2024-25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 58655 మంది రైతుల నుండి 735 కోట్ల విలువైన 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ తో రాష్ట్రం లో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానం లో నిలిచిందనీ తెలిపారు. దీంట్లో 1.49 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.67 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని. ఇప్పటి వరకు 44204 రైతులకు గాను 616.10 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయనీ తెలిపారు. గతేడాది పోలిస్తే అనగా రబీ 2023-24 ఇదే సమయానికి 45068 రైతుల నుండి 2.31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా, అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022-23 సీజన్ లో 25167 రైతుల వద్ద నుంచి 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను కొనుగోలు చేశామన్నారు. గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లిం పులు 40% అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 16109 మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.66.23 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టి లో ఉ ంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కె టింగ్ శాఖ వారికి సూచించారు.రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఆత్మీయ అభినందన సభ



ధర్మసాగర్ మే 14 (తెలంగాణ పత్రిక):భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం మల్లక్ పెల్లి గ్రామం లో రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం అధ్యక్షతన శ్రమశక్తి అవార్డు గ్రహీత బి.ఎన్.ఆర్.కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ కు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా దరిపెల్లి చంద్రం మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రం లో మన సంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు ఒకటీ వరంగల్ జిల్లాకు ఒకటీ 2 శ్రమ శక్తి అవార్డులు ఇవ్వడం గర్వకారణం అని తెలియజేశారు.మన ప్రియ మిత్రుడు గిన్నారపు మహేందర్ మేడే పండగ రోజు రవీంద్ర భారతి లో ప్రతిష్ఠాత్మకంగా ఉద్యమకారుల కొరకు ప్రవేశ పెట్టిన శ్రమశక్తి అవార్డు ను అందుకున్నారనీ కావున వారిని గౌరవంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శిలు తోట పరుషరాములు రసమల్ల కొమురయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి జనగాం జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగల కృష్ణ ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కొత్తపల్లి భిక్షపతి గిన్నారపు రవి బి కుమార్ ప్రజా ప్రతినిధులు బీం రెడ్డి కరుణకర్ రెడ్డి నరబోయిన ఎల్లాస్వామి మంద ఆరోగ్యం గిన్నారపు రామస్వామి మునిగేలా అశోక్ గారు కుమారస్వామి గార్లు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఈజిఎస్ కూలీ మహిళల కుటుంబాలను ఆదుకుంటాం - జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 14 (తెలంగాణ పత్రిక):ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన భూంపల్లి అక్బర్ పేట మండలం పోతారెడ్డి పేట గ్రామానికి చెందిన ఉపాధిహామీ మహిళా కూలీల కుటుంబాలను ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి హామీ ఇచ్చారు. బుధవారం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ కలెక్టర్ ను కలిసి మృతి చెందిన ఈజీఎస్ కూలీల కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన చంద్రవ్వ, దేవవ్వ కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2 లక్షలు, స్త్రీ నిధి ఇన్సూరెన్స్ కింద 10 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డి బిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

## ఐబి కాంప్లెక్స్ గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు



పెద్దపల్లి, ప్రతినిధి మే 14 ( తెలంగాణ పత్రిక ) :సుల్తానాబాద్ పట్టణంలోని ఐబి చౌరస్తా నుంచి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా గదుల నిర్మాణానికి బుధవారం రోజునస్థానిక నాయకులతో కలిసిస్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ. ఐబీ చౌరస్తా నుంచి గట్టెపెల్లి రోడ్డు వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నాం అని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని అన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను. విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, నాయకులు సాయిరి మహేందర్, అబ్బాయి గౌడ్,చిలుక సతీష్,బిరుదు కృష్ణ, రఫీ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



సత్తుపల్లి, మే 14 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, ద్వారకాపూరి కాలనీ కు చెందిన తడికమల్ల అర్జున్ రావు, రూతు ల కుమార్తె చి. శాన్వి, కుమారుడు చి. సుశాంత్ నూతన వస్త్ర అలంకరణ వేడుక కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, గఫార్, ఎన్సిసి అధ్యక్షులు అలవాల కరుణాకర్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు...

## దరఖాస్తుల పరిశీలన త్వరిగతిన పూర్తిచేయాలి మామడ ఎంపీడీవో

మామడ మండల్ రిపోర్టర్ మే 14( తెలంగాణ పత్రిక) రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలన త్వరిగతిన పూర్తిచేయాలని మామడ ఎంపీడీవో సుశీల్ రెడ్డి సూచించారు ఈ మేరకు మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ రఘును కలిశారు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు ఇందులో ఎంపీవో శేక్ కలీం అహ్మద్ పంచాయితీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు



## తేజస్వికి ఆర్థిక సహాయం అందించిన విశ్వబ్రాహ్మణ జిల్లా మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ





(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 14): వేంసూరు మండలం వెంకటాపురం గ్రామం తేజ శ్రీ బీద కుటుంబం చదువులో ఫస్ట్ క్లాస్ లో పాస్ వారికి చదువుకునే ఆర్థిక స్తోమత లేదని తెలుసుకొని స్వయంగా వారి గ్రామం లో వారింటికి వెళ్లి వారిని కలిసి ఆర్థిక సహాయం విశ్వబ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ మరియు వేంసూర్ మండలం విశ్వబ్రాహ్మణ సోదరులు ఆధ్వర్యంలో అందరు కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియు గొడుగు రమాదేవి కర్లపూడి నేలవేణి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు బీరెల్లి జానకి రెడ్డి బీరెల్లి సూచిత్ రెడ్డి బీరెల్లి నిహార్ రెడ్డి సోలిపురం దుర్గారెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి చిన్నారికి ఏ పాజిటివ్ రక్తం అంద జేత

కామారెడ్డి ,మే 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన కార్తీక్ (8) చిన్నారికి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఏ పాజిటివ్ రక్తం అవసరం అని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో 200 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారికి ప్రతి 15 రోజులకు యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసమే మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వేసవికాలం కావడంతో కావలసిన రక్తం దొరకకపోవడంతో వారి ప్రాణాలకే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సాయన్న ) మే 14 ( తెలంగాణ పత్రిక )ఈనెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కుంటాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి మహిళా మృతి...

వీణవంక ప్రతి నిధి, మే 14(తెలంగాణ పత్రిక)వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి సమ్మిరెడ్డి భార్య మాన్యశ్రీ గత శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ, బుధవారం ఉదయం పరమపదించారని, తెలుపుటకు చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. తాను మనతో లేకపోయినా తన అవయవ దానంతో ఇలలో సుస్థిర స్థానంలో ఉంటూ ఎందరికో ఆదర్శప్రాయంగా ఉన్న కీర్తిశేషులు కొమ్మిడి మాన్యశ్రీ కుటుంబ సభ్యులు (కుమారులు: అనిల్ రెడ్డి, అజిత్ రెడ్డి) అందరికి మనోభలం ప్రసాదించాని, మామిడాలపల్లి గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

## మృతుని కుటుంబానికి 2,000 రూపాయల ఆర్థిక సహాయం..

వీణవంక ప్రతినిధి,మే 14( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల మాధునయ్య అనారోగ్యం తో మరణించగా విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమార్తె లయ కు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట మాజీ వార్డ్ మెంబర్లు అంబాల మదునయ్య, చింతల రాజు,రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఇట్టవెన రాజయ్య,సీనియర్ నాయకుడు పోతుల సురేష్, అంబాల రాజేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి

## ఈనెల 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పర్యటన

### జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా :- ప్రతినిధి-సాయన్న ) మే 14 ( తెలంగాణ పత్రిక ) భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్‌లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి



తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ - 70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం

## వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 14 ( తెలంగాణ పత్రిక) :మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులుహా మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను



గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుహా స్నేహహా కార్యదర్శి శోభ కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ హయాంలో నెర వేరుతుంది

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి మే 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నెరవేరుతుంది అందుకు నిదర్శనమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలు చేయడం జరుగుతుందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు బుధవారం గాంధారి మండలం లో పర్యటించిన ఆయన వివిధ గ్రామాలలో పలు ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంగత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా ఈరోజు గాంధారి మండలం గుర్జల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల.



ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇందిరమ్మ

# గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,మే 14 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామం వార్డ్ నెంబర్ 1 లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవుట్, ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 లక్షలతో నిర్మించే ఈ పథకం ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. అడ్లూర్ గ్రామానికి చెందినగండ్ల హేమలత కు ఇందిరమ్మ పథకం క్రింద తనకున్న 575 స్క్వేర్ ఫీట్లఇంటి స్థలంలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తనభర్త మరణించాడని, తన ఇద్దరు కొడుకులతో బీడీలు తయారు చేస్తూ పిల్లలను చదివిస్తున్నానని, తనకు ప్రభుత్వం నుండి ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తొలుత భూమిపూజచేసి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశా



రు. పేద వర్గాల కోసం ప్రభుత్వం ఆసరా కల్పిస్తున్నాడని తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. తొందరగా ఇంటినిర్మాణం చేసుకోవాలని, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకున్న తర్వాత ప్రభుత్వం ఒక లక్ష తొలి విడతగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిటలో ఆగని డ్రగ్స్ దందా..!?

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 12.5 లక్షల విలువైనఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకుసంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ. 50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు.

## సీసీఎల్ఎ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి లేఖ రాసిన మద్దిసెట్టి



సత్తుపల్లి మే 14 (తెలంగాణ పత్రిక)గత 5 నెలలుగా దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయంలో ఏంఆర్ఓ, ఆర్ఐ, సర్వేయర్ లేక ప్రజా సమస్యలు అన్ని పెండింగ్ లో ఉన్నాయని, వీలైనంత త్వరగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేయాలని ప్రధాన భూ పరిపాలన కమీషనర్ కి మరియు జిల్లా కలెక్టర్ కి లేఖ రాయడం జరిగింది. మద్దిశెట్టి సామేలుఅమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి.

## విద్యుత్ ఘాతంతో 11గొర్రెలు 14 మేకలు మృతి



ఎద్దపల్లి ప్రతినిధి మే 14 ( తెలంగాణ పత్రిక ) విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో.ప్రజలు, రైతుల అజాగ్రత్తో కరెంటు తీగలు మూగజీవాల పాలిట యమపాశాలు గా మారుతున్నాయ్ పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రమాదవశాత్తు బుదవారం మరణించాయి. వివరాల్లోకివెళ్తే. ఓదెల మండలం మడక గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి, గాలులకి బుధవారం తెల్లవారుజామున ఒకేసారి గాలులతో వర్షం రావడంతో త్రీఫేస్ కరెంటు వైర్ తెగిపోయింది. కరెంట్ వైర్ తెగి వేల్పుల రాజకొమురయ్యకు చెందిన11 గొర్రెలు,14 మేకలుఅక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు ఐదు లక్షలు నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అధికారులు ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలకు.. నిధులు ఎలా..?

హైదరాబాద్, ,: రేవంత్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వాటిల్లో ముఖ్యంగా రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటి అమలు కోసం భారీగా నిధులు కావాలి. దీంతో ఆర్థిక శాఖ అధికారులు నిధుల సేకరణపై ఫోకస్ పెట్టారు. తెలంగాణ ప్రభుత్వం రెండు సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంది. వీటి అమలు కోసం మూడు నెలల్లో దాదాపు రూ. 15 వేల కోట్లు అవసరం అని తెలుస్తోంది. ఆ నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వనరులు, రుణాలపై ఆర్థిక శాఖ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా.. ఇప్పుడు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులను ఎంపిక చేసి.. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ పథకానికి రూ. 6 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేసింది. జూన్ 2 నాటికి ఈ పథకం కోసం రూ. 6 వేల కోట్లు నిధులు కావాలి. ఇక జూన్ నుంచే ఖరీఫ్ పంటల సాగు సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతు భరోసాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు పంటలకు కలిపి.. రూ. 18 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. వీటిలో రూ. 9 వేల కోట్లను ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కింద వ్యవసాయ శాఖకు విడుదల చేయాలి. ఈ రెండు పథకాల అమలు కోసం జూన్ నాటికి రూ. 15 వేల కోట్లను ఆర్థిక శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇతర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా మరిన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల ఒకటిన ప్రారంభం కాగా.. ఈ నెల 8న బాండ్ల విక్రయం ద్వారా రూ. 2 వేల కోట్ల నూతన రుణాల సేకరణకు ఆర్థికశాఖ ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం ఈ ఏడాది ఇంధన శాఖకు బడ్జెట్‌లో రూ. 21 వేల కోట్లు కేటాయించింది. వీటి నుంచి విద్యుత్ సంస్థలకు రాబోయే మూడు నెలల్లో రూ. 5 వేల కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంటుంది. యువ వికాసం, రైతు భరోసా,విద్యుత్ రాయితీ నిధులు తప్పనిసరిగా విడుదల చేయాల్సినవే. అందుకే వాటికే ప్రాధాన్యమిస్తూ సమీకరిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా నిధులు సమీకరించవచ్చని తొలుత భావించారు. కానీ ప్రస్తుతం అది సాధ్యం కాదని తెలుస్తోంది.

## వేలానికి 500 భారీ మొసళ్లు..

## ప్రారంభ ధర రూ.4.71 కోట్లు

### చైనా కోర్ట్ ఆదేశంతో అమ్మకానికి

బీజింగ్: రకరకాల అరుదైన, సాధారణ వస్తువులను వేలం వేయడం గురించి మనం విని ఉంటాం. అయితే చైనాలో ఇటీవల కోర్టు ఆదేశాలతో ఏకంగా 500 సియామీ మొసళ్లను వేలానికి పెట్టడం అందరినీ ఆకర్షించింది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం.. వ్యక్తులెవరైనా మే 9 వరకు సాగే ఈ వేలంలో పాల్గొని భారీ మొసళ్లను తమ సొంతం చేసుకోవచ్చు. గాంగ్‌డాంగ్ హెూంగీ సంస్థ నిర్దిష్ట ఆర్థిక లావాదేవీలను నిర్వర్తించడంలో విఫలం కావడం తో ఆ సంస్థ పెంచుతున్న మొసళ్లను వేలం వేయాలని షెన్‌జెన్ నన్‌షన్ ప్రజా కోర్ట్ ఆదేశించింది. మొసళ్ల ప్రారంభ ధరను నాలుగు మిలియన్ల యువాన్లుగా (రూ. 4.71 కోట్లు) నిర్ణయిం చింది. చైనాలో మొసళ్లను పెంచి వాటిని వ్యాపార వస్తువులుగా అమ్ముకోవచ్చు. మొసళ్ల మాంసం, చర్మానికి చైనాలో బాగాడిమాండ్ ఉంది. ఇకవాటి ఎముకలు,పళ్లు,రక్తాన్ని సంప్ర దాయ మందుల తయారీలో, ఇతర అవసరాలకు ఉపయోగిస్తారు.